సౌత్ ఇండియన్ రైల్వే

కుంభకోణములో మహా మఘం ఉత్సవము

కుంభకోణములో 1945 ఫిబ్రవరిలో జరుగనున్న మహా మఘం ఉత్సవమునకు ప్రత్యేకపు ఏర్పాట్లేవియు చేయజాలరనియు, ప్రత్యేకముగ రైళ్లేవియు నడుపజాలరనియు సౌత్ ఇండియన్ రైల్వే పరిపాలకులు తెల్పుచున్నారు. రైలుబండ్లలో జనము పెరిగి పోకుండుటకు గాను ప్రతి స్టేషనులోను టిక్కెట్టు అమ్మకము చాల తగ్గింపబడును. కాబట్టి ఈ ఉత్సవము కొరకై కుంభకోణము పోదలచిన ప్రజలను రైలుబండ్లలో ప్రయాణముచేయవద్దని హెచ్చరించుచున్నారు. యుద్ధ-పరిస్థితులవలన ఈ రైల్వే వారిట్లు నిర్ణయింపవలసి వచ్చినది. ఇది ఎంతయు చింతింపవలసిన దేయైనను, తప్పనిసరియై యున్నది.

Reg. No. 1118. విపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder ; K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 14-2-1945 No, 261

అన్నిచోట్లా పారిస్వజనుల ప్రశంసయే!

మా కమలములు మిక్కిలి ప్రశస్తమైనవి నమ్మకమైన సీల్ ప్యాకెట్లు.

మీ వూళ్లలోని వ్యాపారులవద్ద లభిస్తాయి.

T.S.తంగవేలుపిళ్లై & G.K.సుందరరాజన్

షరాపు వ్యాపారము:

పెద్ద బజారు : తిరుచినాపల్లి :

అట్లాంటిక్ ప్రణాళికలో అగ్రరాజ్యాధిపతుల విశ్వాసం

నాయకత్రయ సమావేశంలో పోలిష్ సమస్యా పరిష్కారం



వివిధ ప్రజాస్వామ్య వర్గాల కలయికతో జాతీయ ప్రభుత్వ స్థాపనకు ఏర్పాటు

లండను, ఫిబ్రవరి 12: ప్రధాని చర్చిల్, ప్రెసిడెంటు రూజ్వెల్టు, మార్షల్ స్టాలిన్ ఈ ముగ్గురు నాయకులూ క్రైమియా తీరంలోని లివేడియాపట్టణంలో వున్న జార్‌రాజభవనంలో సమావేశమైనా రని అధికార ప్రకటన తెలియజేస్తున్నది. జేషరతుగా లొంగిపోయిన తర్వాత, జర్మనీని ఏ యే పద్ధతులలో, ఏ యే షరతులకింద తమ అధీనంలో వుంచవలనిం దీ ముగ్గురు నాయకులూ నిర్ణయించుకున్నారు. బ్రిటను, అమెరికా, రష్యాలు మూడూ జర్మనీని మూడు ప్రత్యేక భాగాలగా విభజించి ఆక్రమించుకుంటవి. బర్లిన్‌నగరంలోనే కార్యాలయాన్ని పెట్టుకొని ఒక కేంద్ర కంట్రోలు కమిషను పనిచేస్తుంది. ఈ కమిటీ ద్వారా మూడు రాజ్యాలు పరస్పర సహకారాన్ని ప్రదర్శిస్తవి. ఇష్టం వున్నట్లయితే, తానూ ఒక ప్రాంతాన్ని ఆక్రమించుకోవచ్చునని ఈ ముగ్గురు నాయకులూ ఫ్రాన్సును అడిగి చూస్తారు.

ప్రస్తుతం పోలెండులోవున్న తాత్కాలిక పోలిష్ ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటుచేసి పోలెండులోనే వున్న ప్రజాస్వామ్యనాయకులకు, విదేశాలలోవున్న పోలిష్ ప్రముఖులకు స్థానం ఇవ్వడానికి ముగ్గురు నాయకులూ ఒప్పందం చేసుకున్నారు. పోలెండు తూర్పున కర్జన్ సరిహద్దైవుండడానికి ముగ్గురూ అంగీకరించారు. ఐతే, ఇతర భూభాగాలను కొన్నిటిని పోలెండుకు కలుపుతారు.

యుగోస్లావియా విషయంలో మార్షల్ టిటో- సుబాసిక్ ఒడంబడికను తక్షణమే అమలు జరపడానికి కూడా అంగీకరించారు.

డంబర్టన్ ఓక్స్ సమావేశంలో చేసిన సూచనల ననుసరించి భావిశాంతివ్యవస్థకై ప్రణాళికను తయారు చేయడానికి వచ్చే ఏప్రిల్ నెలలో మిత్రరాజ్య ప్రతినిధులందరూ శాన్‌ఫ్రాన్సిస్కోలో సమావేశం జరపాలనికూడా నిర్ణయించుకున్నారు.

దేశభక్తదళాలను నిరాయుధం చేయాలి

గ్రీసు సంధిషరతులు

ఏథెన్స్, ఫిబ్రవరి 12: గ్రీసుప్రభుత్వానికీ ఈయాంపక్షంవారికీ ఖదిరిన ఒడంబడిక సందర్భంలో ఆపత్రంపై ఈ దిగువవారు సంతకాలు చేశారు.

ప్రభుత్వం తరఫున: విదేశాంగమంత్రి జాన్ సోఫియానా సౌలాస్; దేశీయాంగమంత్రి పెరిక్లెస్ రాలిస్; వ్యవసాయమంత్రి జాన్ మ్యూరాసౌలాస్.

ఈయాం పక్షం తరఫున: గ్రీసుకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి జార్జినియాంటాస్; ఈయాం కేంద్రపక్షపు కార్యదర్శి డిమిట్రాయ్ పార్టిశాలైడ్స్; ఇ. ఎల్. డి. ప్రధానకార్యదర్శి ఎలియాస్ సిరిమోకాస్.

ఒడంబడికమరతులలో ప్రధానమైనది ఈలాస్ సైన్యాలను నిరాయుధం చేయడం. ఈ రోజునుంచి 14 రోజులలోగా వారు ఆయుధాలను విసర్జించాలి. వీటిని బ్రిటిషుసైన్యం వసూలుచేసి గ్రీసుప్రభుత్వం ఇష్టం ప్రకారం వాటిని వినియోగిస్తుంది.

ఇప్పటున్న సైనికశాసనం పోయి, పూర్వం ఉండిన కప్పాసెట్టాలా అమలు అవుతుంది.

సైనిక శిక్షణవిషయంలో ఇప్పటున్న సైనికకోర్టులు పోయి నిరామసంధి మరతుల కనుగుణంగా కోర్టులు ఏర్పాటవుతాయి.

ఈ ఒడంబడికి చాలా గౌరవంగా, తృప్తికరంగా జరిగిందని సర్వపక్షాలవారూ తలుస్తున్నారు.

బెర్లిన్‌కు 30 మైళ్లల్లో ఝుకోవ్ సేనలు

ఆగ్నేయ జర్మనీ పారిశ్రామిక ప్రాంతాలపైకి

పామెరేనియా గుండా రష్యన్ల దూకుడు

మాస్కో, ఫిబ్రవరి 12: తూర్పురంగమందంతటా రష్యన్లు బెర్లిన్‌మీద చూపుపెట్టుకొని ముందు కురుకుపుతున్నారని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. మార్షల్ ఝుకోవ్ ఓడర్‌నదిమీద బెర్లిన్‌కు 30 మైళ్లలోఉన్నాడు. మార్షల్ కోనేవ్ ఆనగరానికి ఆగ్నేయాన నూరుమైళ్లకు కొంచెం అవతల ఉన్నాడు.

సోవియట్ సైన్యాలు బ్రోంబర్గుసఉత్తరంగా ఉన్న లైబెనావ్‌ను పట్టుకొన్నాయి పొమెరేనియాలో స్వెంజ్, ట్యూజ్జ్, కాల్లిన్, నవాజెల్ సోవియట్ల వశమైనాయి. ఈ రంగంలో సోవియట్‌బలాలు జర్మన్ పారిశ్రామిక ప్రాంతంలోకి ఉరుకులూ పరుగులూ పెడుతున్నాయి.

మార్షల్ కోనేవ్‌బలగాలు లీప్జిగ్‌కు పోయే ప్రధాన రైల్వేమార్గంలోని లీగ్‌నిజ్‌కు పడమరను 23 మైళ్లల్లో ఉన్న బంజ్లావ్‌ను పట్టుకున్నాయి. బంజ్లావ్ బోబర్ నది మీద ఉన్న రాకపోకల కూడలి స్థానం. ఈ బలగాలు బ్రెస్లావు నైఋతిన బోబర్‌నదిని దాటినట్లూ, రెండు స్థావరాలను ఏర్పరచినట్లూ జర్మన్లే ప్రకటించారు. బెర్లిన్ దిశగా కొన్ని బలగాలు వాయువేగంతో పరుగెడుతున్నాయి.

హాలెండు దక్షిణభాగంలోని ప్రధాన రాకపోకల కేంద్రమైన వైల్‌స్టోకు సోవియట్లు చేజిక్కింది. వైల్ స్టోకు-రాటిబోర్‌ల మధ్య సోవియట్ గమనాన్ని తాము అరికట్టినట్లు జర్మనంటున్నారు.

బుడాపెస్ట్‌లో పడమటిభాగాన సోవియట్ సేనలు జర్మన్ల ప్రతిఘటనను చీల్చుకొని చాలా ఇళ్లనూ రాజభవనాన్నీ, ఒక పాతకోటనూ పట్టుకొన్నాయి.

ఈ అన్నిరంగాలకూ జర్మనులు రిజర్వుదళాలనురప్పించి తీవ్రంగా పోరాడుతున్నారు. ఇంతవరకూ వాళ్లు సోవియట్ల పురోగమనాన్ని అరికట్టలేక పోయారు. కోనేవ్ ముందుకుపోతూనే ఉన్నాడు. డ్రెస్డెన్, లీప్జిగ్‌లు త్వరలోనే రష్యనుల వశమయే సూచనలు కనపడుతున్నాయి

బ్రెస్లాను చుట్టుముట్టడం జరిగినచేట లోపలవున్న జర్మనులు రక్షణయుద్ధం సాగించడానికి సమాయత్తమౌతున్నారు.

పొమెరేనియా దక్షిణ భాగంలోనూ, ప్రస్యా పడమటి భాగంలోనూ డ్యూష్ బ్రోడ్‌కు నైఋతినా, లాండెస్, గ్రాడెస్జులకు మధ్యా రష్యనులు కొంతమేరను ఆక్రమించుకొన్న తర్వాత ఇక వారు తెగబడకుండా చేశామని జర్మనులప్రకటన. స్మీడ్ మ్యూల్, పోజ్నాన్‌లను రక్షిస్తున్న జర్మనులు లోపలికి తెగబడిన రష్యనులతో వీధులలో పోరాడుతున్నారు.

తుంగభద్ర డాము శంకుస్థాపన

చెన్నపురి, ఫిబ్రవరి 13: ఫిబ్రవరి 28 వ తేదీని జరుగనున్న తుంగభద్ర డాము శంకుస్థాపనకు అధ్వర్యుజర్ రామమూర్తిగారు వెడుతున్నారు. ఆరోజు ఉదయం అవతలి ఒడ్డున సైజాంవారు, సాయంత్రం ఇవతలి ఒడ్డున మద్రాసు గవర్నరుగారు శంకుస్థాపన చేస్తారు.

ప్రూమ్, క్లెవ్, మిల్లింజెన్ పట్నాలు మిత్రసేనలవశం

పడమటిరంగమంతటా జర్మన్ ప్రతిఘటన

పారిస్, ఫిబ్రవరి 12: ప్రూమ్‌నగరం యావత్తూ ఏవో కొన్ని ఇళ్లు తప్ప అమెరికన్ల వశమైంది. వియాండన్‌లో కూడా మిత్రసేనలు ప్రవేశించాయి. ఎట్టైర్‌నామ్, వెల్లన్‌డార్ఫ్ స్థావరాలమధ్యనుక 2 ఫర్లాంగులే ఎడం ఉంది. డచ్చి-జర్మన్ సరిహద్దులోని మిల్లింజెన్ కూడా వశమైంది. క్లెవ్ కూడా వశమయింది. ఇక్కడ పోరాటం తీవ్రతరిస్తింది. రీస్వాల్డ్ అడవి దక్షిణపు చివరను వున్న హెక్కెన్సులో కూడా మిత్రసేనలు ప్రవేశించాయి. జర్మన్ల కిక ఇక్కడ ఒక కొబ్బలదేశం కొన్ని మరతుపాకులూ మాత్రం ఉన్నాయి. క్లెవ్-గామ్ రస్తాపై వున్న హోవ్ కూడా లోబడింది.

ఆల్సేస్ దక్షిణభాగంనుంచి జర్మన్లను వెడలనడవడం పూర్తి అయింది. 5 వేల మంది జర్మన్లు చచ్చిపోవడమో గాయపడడమో జరిగింది. మరి 7 వేల మంది ఖైదీలుగా చిక్కారు.

యూరపు ఉత్తరాగ్రమైన నార్వేకేపు కు నార్వేసేనలు ఆక్రమించుకొన్నాయి.

రీస్వాల్డ్, అడవి వైఋతి చివరను ఉన్న జెన్నెప్‌నుంచి జర్మనులను తరిమివేయడం జరిగింది. కెస్సెల్‌కు ఎగువనా, జెన్నెప్‌నూ, హెక్కెన్సునూ తూర్పుగా జర్మనులింకా కొంచెం బలంగా ఉన్నారు. నిజ్మెజన్ పైకుంది దిగువకు రైన్ రంగం వరకూ గల రంగం అంతటిలోకి రుండ్‌స్టెడ్ కవచదళాలను గుప్పించాడు. యుద్ధతీవ్రత మిత్రసేనలకు అట్టేరిశేషం అనిపించడంలేదు.

రైన్‌రంగానికి తండోపతండాలుగా జనాన్నీ, పాడుగనీ తెస్తున్న రైళ్లపై మిత్రవిమానాలుబాడి జరిపి జర్మనులకు అపారనష్టం కలిగించాయి. 21 రైళ్లు నాశనం అయాయి. 63 నష్టపడ్డాయి.

బ్రిటిషుసేనలు రీస్వాల్డ్ అడవి తూర్పు చివరకు తోసుకుపోయాయి గాని అక్కణ్ణించి ముందుకు చొచ్చుకుపోలేక పోయాయి.

అమెరికాలో ప్రచారం

సాలుకు నాలుగున్నర లక్షలు భారతప్రభుత్వం ఖర్చుచేస్తోంది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: బ్రిటిషు ప్రచారానికి లక్షలు లక్షలు ఖర్చు ఎలా గోపెడుతూ ఉన్నారు. భారత జాతీయోద్యమానికి విరోధంగా ఈ ఖర్చు కాక అమెరికాలో ప్రచారం కోసమని కూడా లక్షల కొద్దీ ఖర్చు పెడుతున్నారా లేదా అని సర్దార్ మంగళసింగ్ విదేశాంగ కార్యదర్శిని ప్రశ్నించాడు. అమెరికా జిల్లే భారత విద్యార్థులకు, ప్రముఖులకు ఆదేశంవారితో సాంగత్యం కలిగించ వలసినది, పోయి అక్కడున్న భారత ప్రభుత్వ ప్రతినిధికి వీరందరూ ఏం చేస్తున్నారూ, ఏం మాట్లాడుతున్నారా అని పరకాయించటమే పనిగా ఉండిట్టు కాదా అని మంగళసింగ్ అడిగాడు.

ఈ ప్రశ్న లన్నిటికీ లేదు, లేదు అని బదులు చెప్పి ఓలఘ్‌కారో ఇలా అన్నాడు. ఇక్కడ వెల్లడించిన ప్రకటనలు వగైరాలు పురస్కరించుకొనీ, ఇక్కడి సమర్థులు తెలిపిన సంజాయిషీని బట్టే మన ఏజంట్ జనరల్ వ్యవహరిస్తున్నాడు. ప్రచారవిషయంలో అతడికి స్వతంత్రం లేదు. 1944 లో ప్రచురించిన దేదీ భారత జాతీయకాంక్షలకు సంబంధించిలేదు. దేశంలోని భేదాలను ప్రస్తావించలేదు.

భారతవిద్యార్థులు మన్నగువారి తిరుగుళ్ళు పరకాయించే ఇంగితంగాని సావకాశంకాని ఏ జెంటు జనరలుకు లేదు. విద్యార్థులు మొదలైనవారు ఎవరు దరఖాస్తుచేసినా సర్వవిధాల సాయపడుతున్నాడు.

అక్కడ ప్రచారానికి సాలీనా పాతిక లక్షలు ఖర్చవుతున్నవాలేదా అని అబ్దుల్ ఖయ్యూం అడిగాడు. ఈ సంవత్సరం 4,51,245 రూపాయలని కారో చెప్పాడు.

ఇకికాక గూఢచారానికి ఏజెంట్ జనరలుకు పేరే సొమ్ము ఇస్తున్నారా అని నియోగి అడిగితే కారో లేదన్నాడు.

ఈ దేశంలో నెలువడని చేసే ఏజెంటు అమెరికాలో ప్రచురించలేదని కారో మరొకరికి జవాబు చెప్పాడు.

(2 వ పేజీ చూడుడు)

గోవాడ పశుప్రదర్శనం

గుంటూరు సీమ రైతుమహాసభలో ప్రముఖుల గంభీరోపన్యాసాలు

నిడుబ్రోలు, ఫిబ్రవరి 11: గుంటూరు సీమ రైతుమహాసభ తొమ్మిదవది నేడు గోవాడలో శ్రీ బొల్లినిమ నిస్వామి నాయుడుగారి స్మారకభవనంలో జరిగినది. రైతుచరిత్ర లిటరరీ ఎడిటర్ శ్రీ మామిడిపూడి వేంకటరంగయ్యగారు ఈ మహాసభకు అధ్యక్షులు. ఈ సభకు మూల మూలలనుంచి రమారమి పదివేల మంది రైతులు, రైతుపెద్దలు, జనసామాన్యం వచ్చినారు.

శ్రీ పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు మహాసభను ఉపక్రమించారు. రైతులం కష్టిస్తున్నారుగాని తగిన ప్రతిఫలం లేదని దేశంలో ఆందోళన పడుతున్న సంగతి ప్రస్తావిస్తూ పూర్వకాలంలో రైతుకు ఎలాటి రాజభక్తి ఉండేదో, రాజుకు రైతంటే ఎంతటి ఆదరముండేదో శ్రీ శాస్త్రిగారు వివరించి చెప్పాడు. పూర్వం రాజ్యానికి రైతాంగానికి ఎంతో దూరిమి ఉండేది. ఇప్పటినిజాతీయ సంపర్కంవల్ల ఎడమొగం పెడమొగంగా ఉన్నది. రైతు కష్టార్జితం, కష్టానికి తగినట్టు లేక రైతు నానాటికి తుంగుతున్నాడు. తగిన పరిజ్ఞానం లేక ఫలసాయం పెంపుచేసుకునే ఉపాయాలు తెలుసుకోలేకపోతున్నాడు. పంటలు నిస్తారం పండించి దేశంలో దొక్కల కరువులు రాకుండాను దారిద్ర్యం లేకుండాను పోగొట్టి దేశాన్ని సుభిక్షంచేసి పోషించవలసినవాడు రైతే. దేశానికి రైతే వెన్నెముక. రైతు క్షేమమే దేశానికి ప్రజలకూ క్షేమమని రైతాంగం ఎంత ప్రధానమో వివరిస్తూ సుబ్రహ్మణ్య శాస్త్రిగారు సభ ప్రారంభించారు.

అంతట శ్రీ పావులూరి బసవపున్నయ్యగారు ఆహ్వాన సంఘం తరఫున స్వాగతోపన్యాసం చేసినారు. శ్రీ మామిడిపూడి వేంకటరంగయ్యగారు అధ్యక్షోపన్యాసం చెప్పినారు.

ప్రదర్శనం

తరువాత శ్రీ శాస్త్రిగారు రైతు ప్రదర్శనం ప్రారంభించి చెక్కెంమీద రైతు పతాక ఎగరవేశారు. పతాకమీదనున్న ఎద్దుబొమ్మను చూపుతూ శివునికథ ఒకటి వినిపించారు.

ఎప్పుడూ బిక్కారిగా భిక్షాందేహి అని శివుడు తిరుగుతూ ఉండటం కంటకంగా తోచి ఓరోజున పార్వతి ఇలా మొత్తుకున్నదట. ఈ ముష్టి ఎత్తుకోటం దేనికి? విష్ణువు నడిగితే కొంత భూమి ఇస్తాడు. కుబేరుడు విత్తులిస్తాడు - బలరాముడు నాగలిస్తాడు - యముడు దున్నపోతును తోలిపెడతాడు. ఎద్దు ఎలాగు ఉండనే ఉంది. హోహో అహాహాయ్ అని తోలటానికి ములకర్ర త్రిశూలం ఉన్నది. వంటచేసి పొలానికి అన్నం చద్దిపట్టుకు వస్తాను. గొడ్లకాపలాకి కుమారస్వామి ఉన్నాడు. ఇకనైనా బిచ్చమెత్తటం మానేసి కమతంచేసి సుఖించమన్నది. స్వంతంగా కష్టించి పొలం దున్నుకొని జీవించటం మంచిదని ఈ కథామూలాన

2 వ పేజీ చూడుడు

యుగోస్లావియాలో పోరాటం

జర్మనుసేనలతో డ్రింబౌగా ఉత్తరంగా తీవ్రయుద్ధం

లండను, ఫిబ్రవరి 11: యుగోస్లావియా రేడియో నేటిరాత్రి మార్షల్ టిటో కార్యాలయమునుండి వచ్చిన అధికార ప్రకటన నొకదానిని యీ ప్రకారంగా వెల్లడిచేసింది.

పొడ్రావియానాలోను, స్లావోనియాలోను జర్మనుసేనలు కేంద్రీకరించుచున్నవి. చాలాటాంకులతో జర్మనులు ముందుకు వచ్చి (1) వీరోవిటికా, (2) పొజెగా అనే ప్రదేశాలను ఆక్రమించారు.

నోవాక్ సాబాను యుగోస్లావియా సేనలు ఆక్రమించి, డ్రింజాకాకు ఉత్తరంగాఉన్న జర్మను సేనలను మూడు భాగాలుగా ఛేదించాయి. ముట్టడింపబడిన జర్మనుసేనలు దిగ్బంధనమునుండి తప్పించుకొనుటకై తీవ్రంగా పోరాడుతున్నాయి.

పీటరురాజు ప్రయాణం

లండను, ఫిబ్రవరి 12: లండనులోనున్న యుగోస్లావియా మంత్రివర్గంతో కలిసి, యుగోస్లావియా ప్రభువైన పీటరురాజు సమావేశమై సంప్రతించాడు. ఇక కాలహరణం చేయకుండా పీటరురాజు తన మంత్రివర్గంతో సహా యుగోస్లావియా ముఖ్యపట్టణమైన బెల్గ్రేడు నగరానికి వెళ్లుటకు నిశ్చయించాడు. అచట రీజెన్సీ ప్రభుత్వమును ఏర్పాటుచేయుటకు ఒడంబడిన ప్రకారంగా అచట ఏకైక ప్రభుత్వవర్గమును ప్రతిష్ఠించును.

మీరాబెన్ ఆశ్రమము

మహారాన్‌పూరు, ఫిబ్రవరి 12: శ్రీమతి మీరాబెన్ మూల్టాన్‌పూరువద్ద ఒక ఆశ్రమము ప్రారంభించియున్నది. ఈ ప్రదేశము మహారాన్‌పూరు హరిద్వార్‌రోడ్డు మీద, రూర్కీకి 9 మైళ్లదూరమునన్నది. ఈ ఆశ్రమములో ప్రాథమికవిద్యాకేంద్రము నొకదానిని నెలకొల్ప సంకల్పించుచున్నారు. ఇందుకై వార్ధానుండి ఒక ఉపాధ్యాయుని రప్పించుచున్నారు. స్త్రీలకును పిల్లలకును చికిత్సచేయుటకై ఒక ఆయుర్వేద వైద్యశాలనుగూడ యిచ్చట స్థాపింపదలచుచున్నారు. ఈ ఆశ్రమములో గ్రామపారిశుద్ధ్యము, వ్యవసాయాభివృద్ధి విషయములందు తర్ఫీదు చేయబడును. (అ.ప్రె.)

అదీ ఉచితమే!

వాడిచూచిన వారినుంచి అనపేక్షితముగా వచ్చిన ప్రశంస ఏమన కొంతకాలం కనిబెట్టుకుండి ఐనా కొనదగిన గడియారం ఫేవర్-లూబా అని. ప్రస్తుతం స్టాకులు అయిపోయినవి. కాని త్వరలోనే ఈ ఉత్తమరకం గడియారములు కొనేందుకు అవకాశం తిరిగివస్తుంది.

మీకు జీవితకాలం సేవజేసేదానికోసం

కొంచ మోపికపట్టుటము ఉచితమే!

"బొంబాయి ప్రాంతంలో 1884 తోనే కొన్న ఒక గడియారపు రసీదు కాపీ మీకు పంపుటకు సంతోషిస్తున్నాను....ఆ గడియారం ఇంకా తిరుగుతున్నదనీ సరైన టైము చూపుతున్నదనీ నేను వేరే చెప్పనక్కరలేదు." —B. M. H.

ఫేవర్ లూబా

ఫేవర్‌లూబా అండ్ కో, లిమిటెడ్., బొంబాయి & కలకత్తా.

FAVRE-LEUBA

కె. కె. కె.

కొద్దిమొత్తములు కూడబెట్టు విధానము

మీ పిల్లలు మీ అదృష్టం

కాని

వారి అదృష్టం మీ బాధ్యత

కొంచెం కొంచెం కూడబెట్టి

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొనండి.

కూడబెట్టు మొత్తము		మీకు వచ్చేది
రు.	లేదు	రు.
"	5	7-8-0
"	10	15-0-0
"	50	75-0-0
"	100	150-0-0
"	1.000	1.500-0-0
"	5.000	7.500-0-0

పదిరోజు రాబడిపన్ను లేదు.

బొంబాయి ప్రభుత్వం:

అధికారము పొందిన ఏజంట్లు, పోస్టాఫీసులు, సేవింగ్సు బ్యాంకులు.

A. A. & S. N. S. 11

గంటలపంచాంగం

తారణ సం॥ ఫాల్గున శు॥ ద్వితీయ
1945 సం॥ ఫిబ్రవరి 14 బుధవారం
బు॥ ద్వి రా 8-38 శత ప 9-38 వర్జ్యం ప 3-37 మొ 5-6 కు.
శు॥ తృతీయ ఫిబ్రవరి 15 గురువారం
సు॥ తృ సా 6-10 పూర్వా ఉ8-0 ఉభా తె 6-18 వర్జ్యం సా 4-54 మొ 6-28 కు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ ఫాల్గున శు॥ ద్వితీయ బుధవారము

క్రైమియా సమావేశం

"నేటి మహాసంగ్రామ నిర్వహణమునందే గాక సంగ్రామానంతర మేర్పడగల శాంతియందును ఈ మూడుదేశములును ఐకమత్యముతో పనిచేయగలందులకు మేము ముగ్గురము ఒక నిశ్చయమునకు వచ్చియుంటిమి. మా మూడుదేశములమధ్య నున్న సామరస్యము, అనుకూల్యము, శాంతి శాశ్వతముగ నుండునటుల చేయగలవని మా గట్టినమ్మకము. ప్రపంచమునందలి అందరు ప్రజలు ఇతరుల నిరంకుశత్వమునకు గాని, దౌర్జన్యములకుగాని భయపడ నవసరములేక తమ తమ ఇచ్ఛలననుసరించి, స్వేచ్ఛా జీవితముల గడుపగల సుదినమును దృఢవిశ్వాసముతో నిరీక్షించుచున్నాము."

టెహరాన్‌లో 1943 డిసెంబరు 1 వ తేదిన రష్యా, బ్రిటన్, అమెరికా అధిపతులు మార్షల్ స్టాలిన్, ప్రధాని చర్చిల్, అధ్యక్షుడు రూజ్‌వెల్టులు నాలుగు దినములు దీర్ఘసమాలోచనలు గావించిన మీదట చేసిన సంయుక్తప్రకటనలోని భాగ మిది. గడచిన పదునాలుగు మాసములలో యుద్ధగమనమునందే గాక, రాజకీయ వ్యవహారములందును అనేక మార్పులు వచ్చినవి. గ్రీస్ విషయమున బ్రిటిష్ వైఖరి, పోలెండు విషయమున రష్యావైఖరి శాంతికాములందరకును ఆందోళన కలిగించినవి. పై ప్రకటనయం దుద్ఘాటింపబడిన ఉదాత్త ఆశయములు ఉన్నత లక్ష్యములు ఆచరణయందేమైనవో తెలియుటలేదు. మూడుసంవత్సరముల క్రితము రూజ్‌వెల్టు, చర్చిల్‌గార్లు గావించిన అట్లాంటిక్ ప్రణాళికకు పట్టిన దుస్థితి యెటెహరాన్ ప్రకటనకు కూడ పట్టినదాయను సందేహము కలిగినది.

ఏ పోలెండ్ స్వాతంత్ర్యరక్షణార్థ మీ యుద్ధము ప్రారంభమైనదో అట్టి పోలెండు స్వరూపమునే మార్చివేయ రష్యా గట్టి పట్టుపట్టి వ్యవహరించుచున్నది. పోలిష్ సమస్య అఖిలప్రపంచ దృష్టిని ఆకర్షించినది. సానుభూతిని సంపాదించినది. కాని యుద్ధానంతరము తిరిగి ఏర్పడు పోలెండుదేశమునకును యుద్ధానికి పూర్వ మున్న పోలెండుకును సామ్యమే లేకుండ పోవచ్చును. క్లిష్టమైన పోలిష్ సమస్యను పరిష్కారము చేయవలయునను గట్టి సంకల్పముతో తాము సమావేశమైతిమని సాయకత్రయము గావించిన సంయుక్త ప్రకటన దెలుపుచున్నదిగాని పోలిష్ ప్రజల సమ్మతిని గైకొనక, పోలిష్ ప్రజానాయకుల అభిప్రాయముల తెలుసుకొనకనె తూర్పుసరిహద్దును నిర్ణయించి వేయుట జరిగినది. ఈ నిర్ణయ ఫలితముగ పోయిన భూభాగమును పోలెండుకు ఉత్తర పశ్చిమప్రాంతములలో అదనపు భూభాగమును సంక్రమింపచేయుటకు కూడ, ఆ ప్రాంతీయుల యభీష్టమును తెలుసుకొనకనె, అగ్రరాజ్యాధిపతులు నిర్ణయించిరి. పోలిష్ సమస్యా పరిష్కారవిషయమున అవలంబించిన విధానమునె ఇతర శత్రువిముక్తదేశములయెడ ఈ అగ్రరాజ్యము లవలంబించిన మరొక ప్రపంచ సంగ్రామమునకు పునాదుల వేయుచుండిరనుట నిస్సందేహము. శత్రువిముక్తదేశములకు సంబంధించిన ఎట్టి ఆర్థిక, రాజకీయ సమస్యయైనను ప్రజల యభిప్రాయమును తెలుసుకొననిచె పరిష్కరింపబడరాదని తెల్పు ఈ ప్రకటనయె పోలెండు విషయమున పైవిధముగ నుండుట ఆశ్చర్యముగ నున్నది. నాయకత్రయ లక్ష్యములు ఆచరణలో ఎట్టి విపరీతమగు మార్పులు పొందునో గ్రహించుటకు వేరు నిదర్శనము అవసరము లేదు.

తమ సాధన సంపత్తియందు ఆయుధ, అంగబలమందు, శక్తి సామర్థ్యములందు పెద్ద రాజ్యములకు నమ్మకము ఉండవచ్చును. తద్వారా దురాక్రమణ గావించు దేశమును సంహారము చేయగలమను ఆత్మవిశ్వాసముకూడ ఉండవచ్చును. కాని ప్రపంచశాంతి, ప్రజాస్వాతంత్ర్యము తమ దేశముల ఐకమత్యము, శక్తి మీదనే ఆధారపడియున్నవని తలంచిన కేవలము భ్రమపడుచుండిరనక తప్పదు.

"శాంతి భద్రతలను కాపాడుటకు ఒక అంతర్జాతీయ సంస్థ అవసరము. దురాక్రమణను నివారించుటకే గాక, శాంతి ప్రియులందరి సన్నిహిత సహకారముతో యుద్ధములకు కారణమగు ఆర్థిక, సాంఘిక రాజకీయ వ్యవహారముల రద్దుచేయుటకు కూడ అట్టి సంస్థ అవసరము." శాంతి స్థాపనా విషయమై అగ్రరాజ్యములు అవలంభింపనున్న విధానమును నాయకత్రయ మీ విధముగ స్పష్టపరచెను. కాని ఏ దేశమున కాదేశము ఈ విధానము నెంతవరకు అమలు జరుపును? పెద్దరాజ్యములె ఇందుకు సమ్మతింపనపుడు జరుగవలసిన దేమి అను విషయమై డంబర్టన్‌ఓక్సు నిర్ణయములు ఎంత సందిగ్ధముగ నున్నవో క్రైమియా ప్రకటనయు అంత సందిగ్ధముగనేయున్నది.

అట్లాంటిక్ ప్రణాళిక ప్రస్తక్తి క్రైమియా ప్రకటనయందుండుట వలన ఆ ప్రణాళిక ఎంతటి ప్రయోజనకారియైనదో నేటి క్రైమియా ప్రకటనయు భావిప్రపంచ శాంతికి అంతటి ప్రయోజనకారియే కాగల దేమో యను సందేహము కలుగుచున్నది.

"ఈ ప్రకటన ద్వారా అట్లాంటిక్ ప్రణాళికలో మా విశ్వాసమును పునరుద్ఘాటించుచున్నాము. శాంతి భద్రతలకు, స్వాతంత్ర్యమునకు, మానవకోటి క్షేమమునకు దోహద మొసగు ప్రపంచ వ్యవస్థను మిగత రాజ్యములతో కలసి స్థాపించెదమని లోగడ ప్రకటనయందు విశ్వాసమును తిరిగి ఇపుడు పునశ్చరణ చేయుచున్నాము"

అట్లాంటిక్ ఛార్టర్‌నందు అగ్రరాజ్యాధిపతులకు నమ్మకము ఉండవచ్చును. కాని అందువలన కలుగు ప్రయోజనము గూర్చి మన ము. ఆ ప్రణాళిక ఎవరికొరకు ఉద్దేశింపబడెనో వారియందు అగ్రరాజ్యముల లక్ష్యములందు ప్రకటనలయందు విశ్వాసము కలుగచేయునలయును. అట్లాంటికు ఛార్టర్ ఆ పనిని చేయలేకుండెను. అట్టి ప్రకటనయందు నేడు తమ తమ నమ్మకమును పునరుద్ఘాటించుట కేవల మాత్మ సంతృప్తికొరకే యనవలసివచ్చును.

పరాధీన ప్రజల విషయమై, ఇంతవరకు మిత్ర నాయకులు గావించిన ఏ ఒక్క ప్రకటనయు విస్పష్టముగ లేదు. దురాక్రమణ ఫలితముగ బలప్రయోగమువలన స్వాతంత్ర్యమును కోల్పోయిన ప్రజ లందరును తిరిగి సర్వస్వతంత్రులు కావలయునను వీరి ఆశయము గొప్పదె. ఏ దేశము కూడ తన స్వాతంత్ర్యమును ఇచ్ఛాపూర్వకముగ పరులపరము చేయలేదు. నేటి యుద్ధమునందు కొందరు కోల్పోయియుండవచ్చును. గడచిన యుద్ధమునందు కొన్నిదేశములు అస్వతంత్రములైనవి. కాని ఈ రెండు మహాసంగ్రామములకు పూర్వమె ప్రాంతీయ సంగ్రామముల ఫలితముగ ఎన్నియో దేశములు తమ స్వాతంత్ర్యములను కోల్పోయినవి.

పరాధీనత, ప్రపంచమున ఏదో ఒకమూల, విరాజిల్లుతూ వుండినంతకాలము సుస్థిర ప్రపంచశాంతి సాధ్యము గాదు. యుద్ధములకు నాజిజము, ఫాసిజము లెంత కారణములో సామ్రాజ్య తత్వమును అంతె. శాంతిని స్థాపించుటకు ఫాసిజం, నాజిజం, మిలిటరిజం ఇత్యాదిసిద్ధాంతముల నిర్మూలన మెంత అవసరమో ఇంపీరియలిజం నిర్మూలనము కూడ అంత అవసరము. దురాక్రమణ గావించి, నేటి సంగ్రామమునకు కారణభూతమైన జర్మనీ యెడ ఎట్టి చర్యలు తీసుకొన క్రైమియాలో నిర్ణయింపబడెనో అట్టి చర్యలె సామ్రాజ్యదేశములపై కూడ తీసుకొనుట అవసరము. అది జరుగనంతకాలము శాంతిస్థాపనకు ఎట్టి ప్రయత్నములు జరిగినను ప్రయోజనము ఉండదు. అగ్రరాజ్యములీ వాస్తవము నెంత శీఘ్రముగ గ్రహించిన భావి ప్రపంచశాంతికి నేటి యుద్ధ నిర్వహణమునకు అంత మంచిది.

డా॥ రాజేంద్రప్రసాదు రికార్డులు

చెదలువల్ల నాశనమైనవి

పాట్నా, ఫిబ్రవరి 12: 1942 డాక్టరు రాజేంద్రప్రసాదుగారు అరెస్టయిన మీదట పోలీసు ఆయన కాగితములను రాష్ట్రీయ కాంగ్రెసు కార్యాలయమును సదాకత్ ఆశ్రమములో తాళమువేసి యుంచిరి. వీటిలో ముఖ్యకాగితము లనేకము చెదలు వల్ల నాశమైనవనిన్నీ తక్కినవి చెడిపోయిన వనిన్నీ తెలియుచున్నది.

డా॥ రాజేంద్రప్రసాదు కార్యదర్శి శ్రీ చక్రధర్ శరణ్ గారి రిటీవలనే చెరసాలనుండి విడుదలకాబడిరి. కాగితములను చూచి వాని రక్షణకు యేర్పాట్లుచేయ వారి కనుమతి యొసంగబడెను. నాశమైనట్టి, చెడిపోయినట్టి పత్రములలో చాలభాగము ఆమూల్యమైన రికార్డులనియు, వానిని తిరిగి సమకూర్చుట దుస్సాధ్యమనియు అయన చెప్పుచున్నారు. (అ. ప్రె)

సర్దార్ పటేలు-పక్వాసా సంప్రదింపులు

అహమ్మద్‌నగర్, ఫిబ్రవరి 12: గత రాత్రి యిచ్చటికి వచ్చిన శ్రీ మంగళదాసు పక్వాసాగారు నేటి మధ్యాహ్నము 12 గంటలకు అహమ్మద్ నగర్ కోట చెరసాలలో సర్దార్ వల్లభభాయ్ పటేలుగారితో మాట్లాడిరి. ఈ ఇంటర్‌వ్యూలో కేవలము కోర్టు వ్యవహారములకు సంబంధించిన విషయములు మాత్రమే చర్చింపబడెననియూ, చెరసాలాధికారుల సమక్షమున వారు దాదాపు ఒక గంటసేపు న్యాయశాస్త్రమునకు సంబంధించిన విషయమును మాట్లాడిరనియు తెలియుచున్నది. సర్దార్ పటేలుగారి ఆరోగ్యం బాగానేయున్నదని తెలియుచున్నది. నేటి మధ్యాహ్నము శ్రీ మంగళదాసు పక్వాసాగారు బొంబాయికి బయలుదేరి వెళ్ళిరి. (అ. ప్రె)

కేంద్రశాసనసభ

విరామతీర్మానం చెల్లలేదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: ఇండియన్ సివిల్ సర్వీసును గురించి పోలీసుసర్వీసును గురించి నిజస్థితి భారత ప్రభుత్వం వారు గవర్నరు జనరలుకు తెలపక పోవటం ఏమిటో చర్చించాలని నవాబ్ సిద్దికలీ ఖాన్ శాసనసభలో విరామ తీర్మానం ప్రతిపాదించగా సభాపతి కొట్టివేశాడు. అలా నిజస్థితి కనుక తెలిపిఉంటే సివిల్, పోలీసుసర్వీసులలో కొత్తవారిని చేర్చే సంగతి గవర్నరుజనరలు ఆలోచించి భారతీయులు కానివారిని చేర్చవద్దని భారత రాజ్యాంగ కార్యదర్శికి తెలియజేసేవాడు; భారతప్రభుత్వం ఆయనకు ఆకళింపు చెయ్యకపోవడం ఎందుచేత అని సిద్దికలీ ఖాన్‌గారు తీర్మానం వివరించారు.

భారతప్రభుత్వంవారు సలహా చెప్పవలసిన విధాయకం రాజ్యాంగశాసనంలో ఎక్కడన్నా ఉందా అని సభాపతి ప్రశ్నించాడు.

రాజ్యాంగశాసనంలో వివరించినట్లు ప్రభుత్వసభ్యులూ, గవర్నరుజనరలు కూడ బలుక్కున్నారా అని నినియోగి తర్కించాడు.

నియోగి ప్రస్తావించిన ప్రకరణం ఫెడరేషన్ నిర్ధిం చినపుడు చెల్లేదని హోం మెంబరు చెబుతూ గవర్నర్ జనరలును నిందించటమే నియోగి ఉద్దేశమన్నాడు. కాదుకాదని సభ్యు లన్నారు. సలహా చెప్పనందుకు మీకే నింద అని అబ్దుల్ ఖయ్యూం అన్నాడు.

ఎవరేమన్నా గవర్నరు జనరలును గర్హించ బూనారని హోం మెంబరు చెప్పాడు. శాసనసభ విధులనుబట్టి ఈ చర్చ చిల్లేదన్నాడు.

సభాధ్యక్షుడు ఈ ఆక్షేపణ సబబేనని గవర్నరుజనరలు చర్యను ప్రస్తావించడానికి విధినియమాలవల్ల వీల్లేదంటూ తీర్మానం కొట్టివేశాడు.

అసెంబ్లీలో ప్రశ్నలు

1 వ పేజీ తరువాయి

ప్రజలకు ఇస్తున్న పెట్రోలు నిబంధనలు సల్లించటానికి వీలులేదని రేషన్ పెంచే వీలులేదని సర్ ఎడ్వర్డు బెంతాల్ మనసు చేదారుకు జవాబు చెప్పాడు.

బోల్తాకొట్టిన రైలు ప్రయాణీకులు

నిరుడు ప్రమాదం పొందిన పంజాబ్ మెయిల్ ప్రయాణీకులను సరిగా చూడలేదంటూ పత్రికల్లో ఆరోపించినది నిజం కాదని యుద్ధ రవాణా మంత్రి సర్ ఎడ్వర్డు బెంతాల్ ఇవాళ శాసనసభలో నిరాకరించాడు.

ప్రయాణీకులకు సాయం మరీ ఆలస్యమైంది కాదా అనీ మిలిటరీ వారిని సంతోషపెట్టేవరకు రైల్వేహోటల్‌వారు సంపన్న గృహస్థులకుకూడా కాఫీ మొదలయినవి ఇవ్వలేదు కాదా అనీ టి. యస్. అవినాశలింగం చెట్టి అడిగాడు.

ఈ ఆరోపణలన్నీ అబద్ధమని ప్రభుత్వ విచారణవల్ల తేలుతూవుందని బెంతాల్ చెప్పాడు.

బన్నూలోను, డేరాఇస్మాయిల్ ఖానులోను మనుష్యుల నెత్తుకుపోయిన విషయమై అబ్దుల్ ఖయ్యూం చాలా ప్రశ్నలు వేశాడు. తొమ్మిదుగురిని ఎత్తుకుపోయారని వైదేశికకార్యదర్శి సర్ ఓలఫ్ కారో వారిపేర్లు తెలిపాడు. వీరిలో ఎవరూ చావలేదు. గాయాలు తినలేదు. నలుగురు విడుదలైనారు.

బన్నూ వైల్వేస్టేషన్ మేరలో జరిగిన ఈ మనుష్యులచోర్యంలో ఒక్క సందర్భంలో మాత్రమే ఇంకా నేరస్థులు చిక్కలేదు.

యుద్ధరవాణామంత్రిని శ్రీ కె. యస్. సుప్త చాలాప్రశ్న లడుగుతూ నాటుపడవలకు ప్రభుత్వం తలపెట్టినవిధానం పడవలు సాగే సమయానికి ముందే ఈ విధానం అమలుకావలసివుంది. కనుక శాసనసభకు విన్నవించే వీలు లేకపోయిందన్నాడు బెంతాల్. అధికారులమ, అనధికారులను వీలైనందనిని సంప్రదించారు. పడవలమీద ఉండేవారి జీవనోపాధి పెంచటమే ప్రభుత్వోద్దేశం. పడవలు తయారుచేసే వారికి ఏమంత లెరుపుండదు. ఇందువల్ల పడవరకోస్తాన ఎంతోసౌకర్యం కలుగుతుందన్నాడు సర్ బెంతాల్.

అనాదికాలంనుంచీ ఈ వ్యాపారం చేస్తున్న నావికులకు అన్యాయం జరగకుండా హామీ ఇవ్వమని కె. యస్. సుప్త అడిగితే నిరభ్యంతరంగా బెంతాల్ హామీ చెప్పాడు.

బొంబాయిలో కరాచీలో కొచినులో కేవు సలహా సంఘా లన్నవి. బొంబాయి సంఘంలో వ్యాపారు లున్నారు. వారిని సంప్రదించి మొదటి రేట్లు పట్టీ నిర్ణయించారు, ప్రజాభిప్రాయానికి అవకాశం కల్పించారు.

సరంగుల స్థితి కూడా ఆలోచించే రేట్లు నిర్ణయమైన వని సర్ బెంతాల్ యస్. యం. జోషికి జవాబు చెప్పాడు.

విద్యార్థులకు మహాత్ముని నవవిధ కార్యక్రమము

పంజాబురాష్ట్ర విద్యార్థిసభకు సందేశము

లాహోరు, ఫిబ్రవరి 12: "విద్యార్థులు నిర్మాణకార్యక్రమమును అర్థముచేసికొని, దానిని అమలుచేయవలెనని మహాత్ముడు కోరుచున్నాడు. సంభాషణవల్లను చర్చలవల్లను మనకర్థముకాని విషయములెన్నో కలవు. పనిచేయుటవల్లనే అవి మనకర్థమగును." అని పంజాబురాష్ట్ర విద్యార్థి మహాసభకు మహాత్ముని పక్షమున సందేశమంపును శ్రీ కిషోరీలాల్ మష్రూవాలాగారు చెప్పుచున్నారు.

విద్యార్థులు చేపట్టదగిన తొమ్మిది విధములైన కార్యక్రమము, మహాత్మా మష్రూవాలాగారు వివరించుచున్నారు. అవి యేవన: సమూహములుగాచేరి నిశ్శబ్దముగా రాట్నముపై నూలుతీయుట, పేటలను, గ్రామములను పరిశుభ్రము చేయుట, పాలములలో పని చేయుచున్న గ్రామస్థులకు సహాయము చేయుట, సెలవులలో గ్రామములయందు పనిచేసి, గ్రామస్థులను శాశ్వతంగా పనికి వచ్చుపనులు చేయుట. విద్యార్థులు గ్రామములలో పక్కాగోడ్లు, పిల్లల క్రీడాస్థలములు నిర్మింపవచ్చును, చెట్లు నాటవచ్చును. అవసరమైన స్థలములలో గ్రామస్థుల దేవాలయములను, మసీదులను మరమ్మతు చేయవచ్చును. గ్రామస్థులకు వైద్యవిద్యా బోధ చేయవచ్చును, వారి మతాచార సంప్రదాయములను బోధింపవచ్చును. వినోదవిహారములకు యేర్పాట్లు చేయవచ్చును. అని మష్రూవాలాగారు చెప్పుచున్నారు. (అ. ప్రె.)

రాబోవు సరిహద్దు రాష్ట్రీయ శాసనసభ

మహాత్మునితో సరిహద్దునాయకుల సంప్రదింపులు

పెషావరు, ఫిబ్రవరి 12: సరిహద్దు రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులగు ఖాన్ ఆలీసర్ ఖాన్‌గారు అర్బాబ్ అబ్దుల్ రహీంగారితో సహా ఢిల్లీకి బయలుదేరి వెళ్లిరి. అచ్చటినుండి వారు సరిహద్దు కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు కార్యదర్శి రాయ్ బహద్దూర్ మోహన్‌చంద్ ఖానాగారితో కలిసి మహాత్ముని చూచుటకు వార్ధా వెళ్లవచ్చును. రాబోవు సరిహద్దు రాష్ట్రీయ శాసనసభ బడ్జెటు సమావేశమునకు సంబంధించిన ముఖ్య విషయములను గూర్చి వారు మహాత్మునితో సంప్రదించెదరని తెలియుచున్నది. (అ. ప్రె)

కమ్యూనిస్టుల యెడల కాంగ్రెస్‌వాదుల వైఖరి

గాంధిమహాత్ముని సలహా

వార్ధా, ఫిబ్రవరి 12: కమ్యూనిస్టుల యెడల కాంగ్రెసువా రవలంబింపవలసిన వైఖరివిషయమై సలహానొసగవలసినదని కోరగా ఇదివిషయమై ఆయాసంస్థలు తమ విచక్షణ నుపయోగింపవచ్చునని మహాత్ముడు సమాధాన మొసంగినట్లు తెలియుచున్నది: 'ఆరోపణల విషయమై తగు విచారణచేయకుండ, సాక్ష్యమును పరిశీలింపకుండ నేను అభిప్రాయము తెలుపజాలను. ఐనప్పటికి ఆయాసంస్థలు తమ విచక్షణాజ్ఞానము నుపయోగించి వేటి కవి స్వయంగా నిర్ణయించుకొన వచ్చును. ఇందువల్ల కొంత గజిబిజి కలుగును. కాని ప్రమాద మేమియు లేదు.' అ. ప్రె.

రాష్ట్రంలో అహారస్థితి

శ్రీ శొంఠి రామమూర్తిగారి వివరణ

చెన్నపురి, ఫిబ్రవరి 13: మద్రాసు ప్రభుత్వ అడ్వయిజరు శ్రీ శొంఠి రామమూర్తిగారు పత్రికా ప్రతినిధుల సమావేశంలో రాష్ట్రంలోని అహారస్థితినిగూర్చి ఇట్లా చెప్పారు - బియ్యం నాణ్యాన్ని సరించి ఇప్పుడు అంతగా ఆక్షేపణలు రావటంలేదు. దేశంలో ఢిల్లీ మున్నగు ఇతర ప్రాంతంతో పోలిస్తే మన ప్రాంతాలస్థితి బాగానే ఉన్నదనాలి. మద్రాసువచ్చే బియ్యాన్ని పరిశీలించటానికి ఇన్‌స్పెక్టరును నియమించాము. అందువల్ల నాసిబియ్యం రావటం లేదు. బజారు మామూలు మించి ధాన్యం బియ్యంలో ఎక్కువగా కనిపిస్తే చర్య పుచ్చుకుంటాం.

నాయకత్రయం

1 వ పేజీ తరువాయి

కాలక్షేపానికి ఉపయోగపడే జర్మనీ పరిశ్రమ లన్నిటిని రద్దు చేయడంగాని లేక మిత్రరాజ్యాల కంట్రోలు కిందికి తీసుకోవడంగాని జరుగుతుంది.

జర్మన్ ప్రజల ఆర్థిక, వైజ్ఞానిక జీవితంలో నాజీ ఛాయలు గాని, సైనిక ఛాయలు గాని ఇక కనిపించకూడదు. భావి ప్రపంచశాంతి భద్రతలకు ఏ ఇతరచర్యలు అవసరమో వాటన్నిటినీ కూడా అమలు జరపడమవుతుంది.

భావి శాంతి వ్యవస్థనిర్మాణానికి పూనుకొనుటకు మంజూరు ఓన్స్ సమావేశంలోనే చేశారు. ఈ సంస్థకు ఎన్నికలు ఏ ఓటింగు పద్ధతిపై జరగాలనే అంశం అనాడు తేలలేదు.

నాయకత్రయ సమావేశంలో ఈసమస్య పరిష్కారమైంది. ఏప్రిల్ 25 వ తేదీన శాన్‌ఫ్రాన్సిస్కోలో ప్రపంచశాంతి ప్రణాళికను తయారు చేయడానికి మిత్రరాజ్య సమావేశం జరుగుతుంది. చైనా ప్రభుత్వంతోనూ, తాత్కాలిక ఫ్రెంచి ప్రభుత్వంతోనూ ఈ విషయమై సత్వరమే సమాలోచనలు జరుగనవి. ఈ సమాలోచనలు పూర్తికాగానే, నాయకత్రయం నిర్ణయించిన వోటింగ్ విధానపాఠం ప్రకటితమవుతుంది. దాస్యవిముక్త యూరప్ ఖండంలో ఏర్పడే ఆర్థిక, రాజకీయ సమస్యలకు ప్రజాస్వామ్యపద్ధతులను అనుసరించి పరిష్కరించడానికి ఒక పథకం వేశాము. దాస్యవిముక్త దేశాలవారు నాజీ ఛాయలు లేకుండా ప్రజాసామ్య పద్ధతులపై ప్రజాస్వామ్య సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు. అందుకు మూడు అగ్రరాజ్యాలూ సహాయపడతవి. ప్రజలు తమ ఇష్టంవచ్చిన ప్రభుత్వాన్ని స్థాపించుకొనవచ్చునన్నది అట్లాంటిక్ ప్రణాళికలో ప్రవచించిన సూత్రమే. ఈ దాస్య విముక్త దేశాలలో శాంతి పరిస్థితులను ఏర్పరచడం అవసరమనీ, పీడిత ప్రజలకు సహాయం అవసరమనీ తోచినప్పుడు, వివిధ ప్రజాస్వామ్యవర్గాల ప్రాతినిధ్యంతో తాత్కాలిక ప్రభుత్వ స్థాపన అవసరమైనప్పుడు, యెన్నికలు అవసరమైనప్పుడు బ్రిటన్, రష్యా, అమెరికాలు మూడూ మిగతా రాజ్యాలతో కూడా సంప్రతించి సహాయపడతవి. ఈ బాధ్యతలను నిర్వహించడానికి ఏ చర్యలు అవసరమని తోస్తే వాటిని ఈ మూడు రాజ్యాల ప్రభుత్వాలు అమలు జరుపుతాయి. ఈ ప్రకటన ద్వారా ముగ్గురు నాయకులు 'అట్లాంటిక్ ప్రణాళికలో తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తున్నారు. శాంతి భద్రతలకు, స్వాతంత్ర్యానికీ, మానవకోటి క్షేమానికీ దోహదంచేసే ప్రపంచ వ్యవస్థను స్థాపిస్తామని మిగతా రాజ్యాలతోకలసి ఇటవరలో చేసిన ప్రకటనపట్లకూడా విశ్వాసాన్ని ఇప్పుడు పునశ్చరణ చేస్తున్నాము.

పోలెండు సమస్య పరిష్కారం

పోలెండు సమస్యను పరిష్కరించాలనే స్థిరసంకల్పంతోనే మేము క్రైమియా సమావేశానికి వచ్చాము. ఈ సమస్యకు సంబంధించిన వివిధ అంశాలను సమగ్రంగా చర్చించిన మీదట, బలీయమైన, స్వతంత్రమైన 'ప్రజాస్వామ్యవిధానాన్ని అవలంబించే పోలెండును ఏర్పాటు చేయడం అవసరమని అందరం ఏకీభవించాము. మూడు ప్రధాన రాజ్యాల ఆమోదాన్నిపొందే పోలిషుప్రభుత్వాన్ని వివిధజాతీయవర్గాల కలయికతో స్థాపించాలని నిర్ణయించుకున్నాము. పోలిషు సమస్య విషయంలో మాకు తోచిన ఒప్పందపత్రం ఇది:

రష్యన్ సేనలు నాజీ ఆక్రమణనుంచి పోలెండును విడిపించినవి కాబట్టి అక్కడ కొత్త పరిస్థితి యేర్పడింది. సువిశాలమైన, తాత్కాలికమైన పోలిషు ప్రభుత్వాన్ని స్థాపించడం అవసరమైంది అంచేత ప్రస్తుతం పోలెండులో పరిపాలిస్తున్న పోలిషు ప్రభుత్వాన్ని పోలిషు ప్రజాస్వామ్యనాయకులను కూడా కలుపుకొని పునర్నిర్మించడం అవసరం దీన్ని తాత్కాలిక పోలిషు జాతీయ ప్రభుత్వమనే పిలవవచ్చు.

సమాలోచనల కమిటీ

ప్రస్తుత పోలిషు ప్రభుత్వ సభ్యులతోను, ఇతర పోలిషు ప్రజాస్వామ్యవాదులతోను నూతన ప్రభుత్వం విషయమై సమాలోచనలు జరపడానికి మోలటోవ్, హారిమన్, సర్ ఆర్చిబాల్డు క్లార్క్ కెర్‌లు సభ్యులుగా గల ఒక కమిటీనిఏర్పాటు చేయడమైనది. వీరు మాస్కోలో సమాలోచనలు జరుపుతారు. కొత్తగా ఏర్పడే పోలిషు ప్రభుత్వం పోలిషు ప్రజలలో ఎన్నికలు జరుపుతామని హామీ ఇవ్వవలసి వుంటుంది. ఈ ఎన్నికలలో వివిధప్రజాస్వామ్యపక్షాలు, నాజీప్రతికూల కక్షులు ప్రతిపక్షులను నిలిపి పోట్లాడుతవి. ఆజాతీయ ప్రభుత్వంతో రష్యా, బ్రిటన్, అమెరికాలు రాజకీయసంబంధాలుఏర్పాటు చేసుకోవలసి వుంటుంది. రాయబారులను నియమించుకోవాలి పోలెండు తూర్పు సరిహద్దు కర్జన్ లైనేనని నిర్ణయించాము. కొన్నిచోట్ల మాత్రం ఈ సరిహద్దువాటి పోలిషు భూభాగం మైన, లేక వైలున్నగ వుంటుంది. ఇందుకుబదులు భర్తీగా పోలెండుకు ఉత్తర, పశ్చిమదిశలన కొత్త ప్రాంతాలు ఉంటవి. పోలెండు పశ్చిమ సరిహద్దు విషయంలో తాత్కాలిక జాతీయ ప్రభుత్వంతో ఎప్పటి కప్పుడు సంప్రతింపులు జరుగుతవి. ఐతే ఈ విషయంలో పోలెండు శాంతి సమావేశానంతరంవరకు వేచివుండాలి.

యుగోస్లావియా సమస్య

యుగోస్లావియా విషయంలో మార్షల్ టిటో, డాక్టర్ సుబాసిక్ ఉభయులూ చేసుకున్న ఒడంబడికను తక్షణమే అమలు జరుపవలసిందని కోరడానికి నిశ్చయించుకున్నాము ఈ ఒడంబడికను అనుసరించి కొత్త ప్రభుత్వాన్ని స్థాపించాలని మా కోర్కె. యుగోస్లావియాలో ఏర్పడే ఈ కొత్త ప్రభుత్వం ఫేసిస్టు ప్రతికూలసంస్థ అయిన "నేషనల్ లిబరేషన్ అసెంబ్లీ"లో ఇదివరకు పార్లమెంటులో సభ్యులుగా వున్నవారినికూడా చేర్చుకుంటూ ఒక ప్రకటన చేయవలసివుంటుంది. ఇదే తాత్కాలిక యుగోస్లావ్ శాసనసభగా పనిచేస్తుంటుంది. ఇది నిర్మించే శాసనాలను ఉత్తరోత్తరా యుగోస్లావ్ ప్రజాప్రభుత్వం (కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ) ఆమోదించాలి. నాయకత్రయ సమావేశంలో బాల్కన్సు రాజ్యాలకు చెందిన ఇతర సమస్యలు కూడా చర్చకు వచ్చినవి.

జర్మన్ ప్రజలు

జర్మను ప్రజలను నాశనం చేయడం మిత్రరాజ్యాల లక్ష్యంకాదు. జర్మనీ మిలిటరీ బలాన్నీ, నాజిజమును మాత్రమే సమూలంగా తుడిచివేస్తాము. అప్పుడుగాని ప్రపంచ వ్యవస్థలో జర్మన్ ప్రజలకు యథోచిత స్థానం లభ్యంకాదు. జర్మన్ ఆక్రమిత రాజ్యాలకు కట్టి ఇవ్వవలసిన నష్టపరిహారాన్ని తేల్చడానికి ఒక కమిటీ ఏర్పాటవుతుంది.

ఈ దీర్ఘ ప్రకటనకింద స్టాలిన్ - రూజ్‌వెల్టు-చర్చిల్ ముగ్గురూ సంతకాలు చేశారు.

విదేశాంగ మంత్రుల చర్చ

నాయకత్రయ సమావేశం జరుగుతూ వుండగానే, మరొకచోట మూడురాజ్యాల విదేశాంగ మంత్రులు, వారి సలహాదార్లు కూడా సమావేశమైనారు. ముగ్గురు విదేశాంగమంత్రులు ఎప్పుడు పడితే అప్పుడు సమాలోచనలు జరపడానికి వీలుగా ఒక శాశ్వత సంఘ నియమాలకు అంగీకరించారు. ఈ ముగ్గురు విదేశాంగమంత్రులు ప్రతి మూడు, నాల్గు నెలలకూ ఒకసారి వరస ప్రకారం మూడు రాజధానీ నగరాలలో సమావేశ మవుతుంటారు.

ప్రధాని చర్చిల్ యాల్టాకు విమానంలో వెళ్లాడని రాయిటర్ విలేఖరి తెలుపుతున్నాడు. ప్రెసిడెంటు రూజ్‌వెల్టు సమావేశానికి పోతూ మాల్టాకు కూడా వెళ్లాడు. మాల్టాలో చర్చిల్, రూజ్‌వెల్టు ఉభయులు కలుసుకున్నారని వాషింగ్టన్‌లో 'వైట్‌హౌస్' ప్రకటన తెలుపుతున్నది. సమాలోచనలు రష్యా జార్-చక్రవర్తి రెండవ నికలస్ గ్రీష్మ ఋతు భవనంలో జరిగినవి.

పశుప్రదర్శనం

1 వ పేజీ తరువాయి

శాస్త్రిగారు రమ్యంగా చెప్పారు. శివరాత్రి రైతు పర్వదినం. ఇటువంటి పర్వదినాన పశుప్రదర్శనం జరుగుట విశేషమని శాస్త్రిగారు ప్రశంసించారు.

శ్రీ ఆలపాటి సూర్యనారాయణగారు ప్రదర్శనములో ఉపన్యాసము కావించారు.

తొమ్మిదవ పశుప్రదర్శనమునకు వివిధ ప్రాంతాలనుంచి నూరు ఎద్దులు, కోడెలు, ఆవులు, దూడలు మొదలైన పశువులను తెచ్చియుంచినారు. ప్రదర్శనశాలలో ఖద్దరు, గ్రంథములు, పత్రికలు, వ్యవసాయ పరికరములు, చేతితో తయారు చేసిన వస్తువులు మొదలైనవి ప్రేక్షకులను ఆకర్షణగా చూపెట్టినారు.

చిట్టివరస శ్రీ ఆలపాటి సూర్యనారాయణగారు సభికులకు ఉపన్యాసకులకు అధ్యక్షులకు ధన్యవాదములు చెప్పి సమావేశము ముగించారు.

రాత్రివేళ రైతు హరికథ, బుర్రకథలు చెప్పడమైనది.

గుంటూరునీనురైతు సంఘం వారు వ్రాయిస్తున్న రైతుచరిత్ర రచయితలు శ్రీ మామిడిపూడి వేంకటరంగయ్యగారి అధ్యక్షతన సమావేశమైనారు.

ఎవరెవరు యెప్పటినుంచి ఎప్పటివరకు రై

ఉచితము

1945 డయరీ క్యాలెండరు, మా మెట్రో స్యూగోల్డు ఆభరణములను వ్యాక్తిపరచుటకుగాను, 1945 సంవత్సరపు డయరీ క్యాలెండరు ఉచితముగా నిచ్చుటకు నిశ్చయించినాము. నేడే ఆభరణముల షాంపిల్సుకు డయరీ క్యాలెండర్లకు వ్రాయుడు.

Crystal Commercial Co.,
K. C. Amritsar.

నిలిచిపోయిన బహిష్టు

'కుమారి' బిళ్లలు (Tablets) వాడితే తిరిగి బహిష్టు క్రమమును చేకూర్చును. కోరినట్లుగా గర్భముకూడ రాదు. అసహాయమైనది. వాల మందివాడి తృప్తిపొందినారు. రు3/-లు. మొంతి కేసులకు రు 5/-లు. వి. పి. 12 అణాలు నేరు.

Mrs. P. DEVEE F.D.S. (A. P.)
Tollygunge, :: Calcutta.
స్టాకిస్టులు:- హోకి అండ్ సన్,
93, బ్రైనాలజీ రోడ్, మదరాసు.



కాంతరిడైట్

తలనూనె

మేలయినతలనూనె. వెంట్రుకలకు మంచిటానిక్. దానిని వాడినచో చుండు, వెంట్రుకలు వలచనబడుట, అకాలములో తలపెరయుట, ఆగును. తదితర తల చర్మము, వెంట్రుకల జబ్బులన్నిటిని పోగొట్టును.

BENGAL CHEMICAL
కలకత్తా :: బొంబాయి
మద్రాసు తేలంట్లు:
ఎకో. దేశాయిగౌండర్ & కంపెనీ,
41, బందరువీధి, మద్రాసు.

మనసారుచిందినది

శగలు, ఆంటు, గనేరియాకు వజ్రాయుధం - అనుపాన చందిని సహా రూ 2—8—0.
పి. కె. ఏ. అండ్ కో., పెరిపేటి, నెల్లూరుజిల్లా.

నెల్లూరు విద్యార్థి కాంగ్రెస్

మొదటి వార్షికసభ

నెల్లూరు, ఫిబ్రవరి 11: సభకు వచ్చిన ప్రతినిధులకు నాయకులకు ప్రేక్షకులకు స్వాగతం చెబుతూ ఆహ్వాన సంఘాధ్యక్షుడు భారతజాతీయ పోరాటంలో నేటి నిర్మాణ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఏ విధంగా తీసిపోలేదు అటువంటి జిల్లా ముఖ్యనగరంలో ఈ సమావేశం జరగడం అదృష్టమన్నారు.

1942 ఆగస్టు తీర్మానం లక్ష్యముగా జరిగిన సంగతి పందర్భాలు ప్రస్తావించి విద్యార్థి సంస్థలో నీతికలు ఎలా ఏర్పడింది వివరంగా చెప్పారు.

ఈ జిల్లాలో తాలూకా విద్యార్థి కాంగ్రెసు సంఘాలు ఏర్పాటైనవి. జిల్లా సంస్థలో పదుమంది సభ్యులున్నారు. అస్వయంగా పూనుకున్నందున హెచ్చుమందిని చేర్చలేక పోయారు. ఈ జిల్లా విద్యార్థులందరు జాతీయవాదులే. కాంగ్రెసే వీరికి పెద్దసంస్థ. గాంధీజీయే నాయకుడు.

నాయకులు ఇంతవరకూ ఉపేక్షిస్తూ వచ్చినందుచే విద్యార్థిఉద్యమము ఇలా ఉన్నదనీ ఇప్పటికీ కొందరు నాయకులు ఉదాసీనంగా ఉంటున్నారనీ చెబుతూ స్వాతంత్ర్యసమరంలో విద్యార్థులను సహయోగులుగా చేసుకోవలసిందని ఆహ్వాన సంఘాధ్యక్షుడు విన్నవించాడు.

సభ ఉపక్రమిస్తూ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు 1942 సెప్టెంబరు 16 తేదీన కమ్యూనిస్టుపార్టీ జారీచేసిన సర్క్యులర్ ప్రస్తావిస్తూ కాంగ్రెసుపై కమ్యూనిస్టులు చేసిన కుట్ర విశదంగా చెప్పారు.

సభాధ్యక్షుడు శ్రీ యస్. వి. యస్. ప్రసాదరావుగారు ఉపన్యసిస్తూ సోవియటు రష్యా సందేశం ఒకటే చేశక్తులుగా మనం మన స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేయవలసన్నారు.

విద్యార్థికాంగ్రెసు వైజ్ఞానిక మహాసభ శ్రీ కె. కృష్ణారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ సి. పార్థసారథిగారు ఉపన్యసించారు.

జాతీయపతాకం ఎగురవేసినందుకు ఏడాది కఠినశిక్ష

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 9: చినపండ్రకోలను కాపురస్తుడు పెనుమత్స చిన సత్తిరాజుగారికి ఏలూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటు ఒక సంవత్సరం కఠినశిక్ష విధించాడు. శ్రీ సత్తిరాజుగారు స్వాతంత్ర్యోత్సవంనాడు కాంగ్రెసు జాతీయపతాకం ఎగరవేసినందుకని ఎరెస్టు చేసి ఇలా శిక్షించారు.

శ్రీ రామరాయవర్ధంతి

సుప్రసిద్ధ ఆంధ్ర చిత్రకారుడు శ్రీ దామెర్ల రామారావుగారిస్మర్ధంతి రాజమండ్రిలో శ్రీ విప్పా అప్పారావుగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ అడివి శంకరరావు, కవికొండల వేంకటరావు మున్నగువారు ఉపన్యసించిన తర్వాత శ్రీ రామారావుగారి జీవితవిశేషములను గురించి ఆయన సోదరి అ. భాస్కరమ్మగారు ముచ్చటించిరి.

రామారావుగారికి జ్ఞాపకంగా ఆర్టుగాలరీ ఒకటి ఆర్టుస్కూలు ఒకటి పెట్టవలెననుకొనుచున్నామనియు, ధనసహాయము చేయవలసినదనియు సభాధ్యక్షుడు విన్నవించెను.

వంట చెఱకు

నూటూరు, ఫిబ్రవరి 10: ప్రస్తుతము యిచ్చుచున్న వంటచెఱకు ప్రజలకు రోయ విధముగా చాలదని ఆందోళనను గ్రహించి, జిల్లా అధికారులు ప్రతిమనిషికి నెలకు 1½ మణుపు కర్రలు యివ్వవలెనని ఉత్తరువులు పంపారట! అంతకు ముందు నెలకు మనిషికి ఒక మణుపు మాత్రము యిచ్చుచుండిరి. ఈ 1½ మణుపు కూడా చాలదు.

కాని 100 రూపాయలుకంటే నెలకు ఎక్కువ ఆదాయము వచ్చునారు ప్రత్యేక పరిమితువల్ల వంటచెఱకు ఎక్కువ తీసుకొన వచ్చునట.

మదరాసు రేడియో

ఫిబ్రవరి 15 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 యం. యస్. సుబ్రహ్మణ్యం (ఫిడేలు) మ॥ 1-0; సా॥ 5-30 వి. యస్. రాజం. మ॥ 2-30 యస్. ఆర్. వెంకటేశన్. మ॥ 3-0 హైస్కూళ్లకు తెలుగులో ప్రసారం. సా॥ 6-50; రా॥ 10-0 వి. శ్రీ రంగధ్యార్ (వీణ) సా॥ 7-15; రా॥ 8-30 లక్ష్మీనరసరాజు రా॥ 8-0 పైనంబోపాలి (తెలుగునాటకం)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 జపానుపై దండయాత్ర-తెలుగులో యువ్వదిశుర్వు. సా. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 పల్లవం నారాయణన్. సా॥ 6-0 వి. వినాయకుడు మొదల్యారు. రా॥ 8-0 వి. వి. శివాన్. దండిస్లా. రా॥ 10-0 శిక్షాడులు.

రాజమండ్రి సహకార భూమితనఖాబ్యాంకు

కొత్తవైరెక్టరుల ఎన్నిక

రాజమహేంద్రవరము, ఫిబ్రవరి 8: రాజమండ్రి కో అపరేటివు ల్యాండు మార్టుగేజ్ బ్యాంకు మహాజనసభ ఫిబ్రవరి 7 వ తేదీ మధ్యాహ్నము, కో అపరేటివు సెంట్రలు బ్యాంకు మేడమీద, శ్రీ బద్దిరెడ్డి రామయ్యగారి అధ్యక్షతక్రింద, సమావేశమయ్యెను. సభకు 262 ప్రతినిధులు హాజరయిరి. సంవత్సరనివేదిక, బడ్జెట్టు, బైలాలు సవరణలను సభవారు ఏకగ్రీవముగా ఆమోదించిరి.

గ్రూపుల ఏర్పాటు విషయమై అభిప్రాయభేదము కలిగెను. శ్రీ రావుల సూర్యారావుగారు డైరక్టరులు ఆమోదించిన తీర్మానమును సభలో ప్రవేశపెట్టిరి. గ్రూపుల సందర్భములోనే శ్రీ ఉల్లి సత్యంగారింకొక తీర్మానమును ప్రవేశపెట్టిరి మొదట సూర్యారావుగారు తెచ్చిన తీర్మానమును అధ్యక్షులు వోటుకుపెట్టిరి. అనుకూలముగా నున్నవారిని చేతులు ఎత్తమనిరి. అధ్యక్షులు లెక్కబెట్టి 145 గురు తీర్మానమునకు అనుకూలురనిరి. అధ్యక్షుల లెక్క సరియైనది కాదనియు, 40 వోట్లను అక్రమముగా ఎక్కువగా చెప్పిరనియు కొంతమంది సభికులు ఆక్షేపించిరి. శ్రీ సూర్యారావుగారి తీర్మానమునకు వ్యతిరేకముగా వున్నవారి వోట్లను లెక్కబెట్టి 137 గురు వ్యతిరేకులని అధ్యక్షులు తెల్పిరి. కొంతమంది సభికులు పోలు డిమాండు చేసిరి. అంత వాదోపవాదములు బయలుదేరెను. అధ్యక్షులు సభను నిలుపుదలచేసితిమని చెప్పి విరామము తీసికొని వెళ్లిపోయిరి.

అంతట 140 మంది సభ్యులు తక్షణమే అక్కడ శ్రీ ఆనంట పేర్రాజు శర్మగారి అధ్యక్షతక్రింద సమావేశమై బ్యాంకు అధ్యక్షులను శ్రీ బద్దిరెడ్డి రామయ్యగారి చర్యను ఖండించుచు తీర్మానించిరి. శ్రీ ఉల్లి సత్యంగారు గ్రూపుల సందర్భమున ప్రవేశపెట్టిన తీర్మానమును సభవారు ఆమోదించిరి పిమ్మట తొమ్మిదిమంది డైరక్టరులను ఎన్నుకొనిరి. నూతన డైరక్టరులు సమావేశమై శ్రీ ఉల్లి సత్యంగారిని బ్యాంకు అధ్యక్షులుగను, శ్రీ ఆనంట పేర్రాజు శర్మగారిని ఉపాధ్యక్షులుగను, శ్రీ మారిన సుబ్బారావుగారిని కోశాధిపతిగ ఎన్నుకొనిరి. వదరాసు సెంట్రలు ల్యాండు మార్టేజ్ బ్యాంకుకు శ్రీ మారిన సుబ్బారావు ఎం. ఎల్. ఏ. గారిని ప్రతినిధిగా ఎన్నుకొనిరి.

కొత్త డైరక్టర్లు ఫిబ్రవరి 8 వ తేదిని సమావేశమై మహాజనసభను ఫిబ్రవరి 25 వ తేదిని పిలుచుటకు తీర్మానించిరి ఎన్నికలు ఫిబ్రవరి 7 వ తేదినే జరిగినవనియు, కొత్త డైరక్టరులకు ఏమియు అధికారము లేదనియు, మహాజనసభను పిలవవలసిన అగత్యము లేదనియు శ్రీ ఆనంట పేర్రాజు శర్మగారు తెల్పిరి.

ఖురానీ కేసులో ఇద్దరి అరెస్టు

జామీను లేదు: రిమాండులో ఉన్నారు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 9: అలంపురం గ్రామకాపరస్తుడు చుంగ్రు పేదరత్నం హత్యాసందర్భంలో ఈ పూరి పోలీసువారు ఇద్దరిని యెరెస్టుచేసి మేజిస్ట్రేటు వుత్తరువుపై రిమాండులో వుంచినారు. జామీను పిటిషను నిరాకరించడమైనది. చుంగ్రు అన్నపూర్ణమ్మ పెసమర్తి భూలోకరాయుడు అను ఇద్దరును ఎరెస్టుఅయినారు. వీరిలో రెండవవారు పూర్వం జిల్లా బోర్డు సభ్యులుగా ఉండేవారు.

విశాఖపట్నం పారిశుద్ధ్యం

పౌరసభ తీర్మానం

విశాఖపట్నం, ఫిబ్రవరి 8: ఇచట జనవరి 31 తేదీన శ్రీ వి. దుర్గాప్రసాదరావు పంతులుగారి అధ్యక్షతను జరిగిన పౌరసభలో నగర అనారోగ్య స్థితి గురించి ఇట్లు తీర్మానించిరి.

"విశాఖపట్నం పారిశుద్ధ్యం చాలా పాడుగాఉందని ఈ పౌరసభవారు మున్సిపాలిటీవారికిన్ని ప్రభుత్వమువారికిన్ని తెలియజేస్తున్నారు. వెంటనే పరిస్థితులు బాగుపరచవలసినదని మ్యునిసిపాలిటీవారిని ఈ సభవారు హెచ్చరిస్తున్నారు." (సభ వివరములు నిన్నటి ఆంధ్రపత్రికలో ప్రచురణ అయినవి)

కర్నూలు జిల్లా సువ్వలు

ఎగుమతిచేయరాదని ఉత్తర్వు

కర్నూలు ఫిబ్రవరి 11: జిల్లా కలెక్టరు ఉత్తర్వులేదుగాక ఈ జిల్లాలోని మరెచట సువ్వలు ఎగుమతిచేయరాదని రేకతుణ విధుల ప్రకారం కలెక్టరు నిషేధించాడు.

తిరుపతిలోని కళాశాల స్థాపన

మదరాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని సమ్మతము

మదరాసు విశ్వవిద్యాలయ కమిషనర్ వారు మొన్నటిదినము దేవస్థానమువారు నిర్మించబోవు కళాశాలకు చేయబడు ప్రయత్నములను పరిశీలించిరి. కమిషనర్ వారు దేవస్థాన ఉన్నతపాఠశాలను, సంస్కృతపాఠశాలను, ప్రాచ్యవిద్యా పరిషత్తును తనిఖీచేసి, సంస్కృతపాఠశాలపుండు చోటే కళాశాల నుంచుటకు సిఫార్సుచేసినట్లుగా తెలియుచున్నది. ఉపాధ్యక్షులు డా॥ సర్ లక్ష్మణస్వామి మొదలియార్‌గారు కొత్తగా యేర్పడు కళాశాల శీఘ్రకాలము లోనే విశ్వవిద్యాలయంగా ఏర్పడి, అందులో సంగీతకళాశాల, శిల్పకళాశాల, చిత్రకళాశాలలు నెలకొలవవలెనని అభిప్రాయపడ్డారనన్నారు. శ్రీ పేటూరి ప్రభాకరశాస్త్రిగారు కూడ యిదే అభిప్రాయాన్ని తెలియచేశారు.

శ్రీ లక్ష్మణస్వామి మొదలియార్‌గారు దేవస్థాన కమిషనర్ బి॥ బి॥ శ్రీహరిరావుగారు, కమిటీ అధ్యక్షులు బి॥ బి॥ నారాణాసి రఘునాథరెడ్డిగారున్ను ఈ విషయములో మిక్కిలి శ్రద్ధ వహించుచున్నట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

శివరాత్రి యాత్రీకులకు అభోజనం

ఏలూరు రేషనింగు అధికారులచర్య

ఏలూరు, ఫిబ్రవరి 11: యీ ఉదయం ఈ ఊరి మ్యునిసిపల్ పరిహద్దుల దగ్గర రేషనింగు అధికారులు వందల కొద్దీ బాటసారులను సోదా చేశారు. బాటసారులు స్వోపయోగంకోసం వెంట మూటకట్టుకు పోతున్న బియ్యం వశపరచుకున్నారు.

ఈ బాటసారులందరూ ఇక్కడికి పన్నెండు మైళ్ల దూరాన ఉన్న బలివె అనే క్షేత్రానికి యాత్ర పోతున్నారు. ఆ ఊరి రామలింగేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలకు ఈ ఊరినుంచీ చుట్టు గ్రామాలనుంచి వేలకొద్దీ యాత్రీకులు ఉదయమే బయలుదేరిపోయి, వెంట తీసుకుపోయిన బియ్యం వండుకుని తిని సాయంత్రానికి యెవరి ఇళ్లకు వారు చేరుకోవటం ఏటేటా అనవాయితీగా ఉంది. ఈ ఏడుకూడా అలాగే జరుగుతూ ఉండగా రేషనింగు అధికారులు పైన చెప్పినట్లు అటకాయించారు.

అంతటితో నిధిలేక వందలకొద్దీ యాత్రీకులు వెనక్కి తిరిగిపోయారు. చుట్టు గ్రామాలవారు కూడా ఏలూరు మీదుగానే పోవలసి ఉండటంవల్ల వారందరికీ కూడ ఇలాగే జరిగింది.

వెనక్కు వచ్చిపోయే యాత్రీకులు స్వంతానికి బియ్యం తీసుకుపోవచ్చునని రేషనింగు అధికారులు సెలవిచ్చినట్లే ఇప్పటికి కూడా వీలు చేయవలసిందేకాని యాత్రీకుల భోజనసామగ్రి లాక్కొని ఇలా బాధపెడతారా అని యాత్రికులు అనుకుంటున్నారు.

కస్తూరిబా స్మారకనిధి కృష్ణాజిల్లాలో ఏర్పాట్లు

రామానగరంలో ప్రసూతిఆసుపత్రి

బందరు, ఫిబ్రవరి 9: నిన్నటిదినం శ్రీ చల్లపల్లి రాజాగారి బంగళాలో కృష్ణాజిల్లా కస్తూరిబా స్మారకనిధి కమిటీ సమావేశము శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మగారి అధ్యక్షతను జరిగినది. శ్రీ బులుసు సాంబమూర్తిగారు సమావేశానికివచ్చారు. దనితాలూకాలో నిర్మాణముచేయవలసిన ప్రసూతి వైద్యశాల నిమిత్తము చల్లపల్లి సమీపములోని రామానగరంవెళ్లి చూచినారు.

జిల్లాకమిటీకి శ్రీమతి ఎర్నేని లీలావతమ్మ (శ్రీ సుబ్రహ్మణ్యంగారి సతీమణి) గారిని సహాయ కార్యదర్శినిగా ఎన్నుకున్నారు.

రామానగరంలో ఏర్పాటుకావలసిన ప్రసూతి ఆసుపత్రికి లక్షరూపాయలు అంచనావేశారు. రు. 50000 లు సెంట్రలుకమిటీవారిని ఇయ్యవలసినదిగా కోరారు. మిగతా 50000 స్థానికంగా చేకూర్చడానికి శ్రీ చల్లపల్లి దేవానుగారు గోరిసేని లక్ష్మీనరసయ్యగారు హామీపడ్డారు.

గుడివాడతాలూకా నుర జగ్రామములో రెండవ ఆసుపత్రిని నిర్మించదలచారు దీనికి రు. 20,000 లు కిమ్మతుగల గృహాలను గ్రామస్థులు ఇవ్వనున్నారు. ఇందుకు సెంట్రలు కమిటీనుండి రు 30000 గ్రాంటు కోరినారు.

ఇక స్థానికమ స్యే "దేసికోస్కూళ్లు" బాలికలకు మాత్రమే (1) గుడివాడతాలూకా, కొమరవోలు ఆశ్రమం, (2) దివితాలూకా, రామానగరం (3) గన్నవరం తాలూకా ముదునూరు, (4) నందిగామ తాలూకా కంచర్ల ఈ స్థలాలలో రెండు సంవత్సరాల కార్యక్రమానికి ఒక్కొక్కచోట రు 60,000 అంచనా వేశారు. 1000 లు ప్రారంభంలో ఖర్చు అవుతుంది. పై సూచనలన్నీ రాష్ట్రకమిటీద్వారా కేంద్ర సంఘానికి పంపుతున్నారు వాటి ఆమోదము బడిన వెంటనే పనులు ప్రారంభించబడునవి. (స్వ. వి)

దొంగవర్తక వినాశనానికి అతడు సహాయపడుతున్నాడు

దేశీయ యుద్ధరంగ ప్రచురణ

ఇతనే విజయవంతుడు

ఇతను సాధారణ యువకునిలాగ కనిపిస్తాడు. అంతేకూడా. అయితే, ఒక పెద్ద లేణాపుంది. సాధారణ యువకునిమాదిరిగా కాకుండా, ఇతనికి మంచి భవిష్యత్తు వుంది. కొద్దివారాల క్రిందట ఇతను తన వూళ్ళో చిన్న కమ్మారంలో పనిచేస్తుండేవాడు. ఇతను మెట్రిక్యులేషను పరీక్ష ప్యాసయాడు. అయితే, ఇంకువల్ల అతనికేమీ లాభించలేదు. ఇతను ఇప్పుడు ఇండియన్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీర్లలో ఆర్మమెంటు ఆర్టిఫైసర్‌గా చేరడానికి బట్టలు వెడలుతున్నాడు.

ఐ. ఇ. ఎమ్. ఇ. లో ఆర్మమెంటు ఆర్టిఫైసర్ వుద్యోగాలు ఇంకా కాళీ వున్నాయి. ఇంతకుముందు అనుభవం లేనప్పటికీ టెక్నికల్ డిగ్రీలుగాని. ఇంటర్-సైన్సు డిగ్రీలుగాని వున్న యువకులు ఇందులో చేరి, ప్రత్యేక శిక్షణగల ఉపాధ్యాయులదగ్గర నైపుణ్యం గల వ్యక్తిని నేర్చుకోవచ్చును. మెట్రిక్యులేషను ప్యాసయి, ఎండిసిరింగు అనుభవం వున్నబాలురుకూడా చేరవచ్చు. శిక్షణకాలంలో అన్ని అవసరాలను ఉచితంగాయిచ్చి, నెలకు రూ. 70 లు జీతం యిస్తారు శిక్షణఅనంతరము ఆర్టిఫైసర్ గ్రేడ్ III వుద్యోగం నెలకు రూ. 140-5-180 లు జీతంతో యివ్వబడుతుంది ఆయా డిపార్టుమెంటు పరీక్షలు ప్యాసయినవారికి ఆర్మమెంటు ఆర్టిఫైసర్ గ్రేడ్ I వుద్యోగం నెలకు రూ. 235-10-265 లు జీతంతో యివ్వబడుతుంది. ఇందుకు తగిన విద్యవున్న ఏ యువకునకయినప్పటికీ ఇటువంటి మంచి జీతాలమీద ఉత్తమ శిక్షణ, సౌభాగ్యం ప్రాండే అవకాశంవుంది.

ఆర్మమెంటు ఆర్టిఫైసర్‌ల తరహాలు: ఆర్మమెంటు ఆర్టిఫైసర్‌లు I. II. III గ్రేడులుగా విభజించబడ్డారు. హోదాలో యివి సర్జెంటు మేజర్, క్వార్టర్ మాస్టర్ సర్జెంటు, రాయర్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఎంజినీర్ల స్టాఫ్ సర్జెంటు హోదాలతో సమానమైనవి.

యుద్ధానంతరపు భవిష్యత్తునుగురించికూడా ఆలోచించు!

సివిల్ పరిశ్రమల విషయంలోకూడా ధారకడేశం త్వరితగతిని అభివృద్ధి అవుతున్నది. పరిస్థితులు శాంతపడినతరువాత సివిల్ వుద్యోగాలకు శిక్షణపొందిన నేర్పరులు అవసరం అనేది స్పష్టం. ఐ. ఇ. ఎం. ఇ. ఆర్మమెంటు ఆర్టిఫైసర్లనాపొందే శిక్షణ, అనుభవం, సివిల్‌పరిశ్రమలలో మంచిజీతాలుగల ఉద్యోగాలు సంపాదించడానికి తగినట్లు చేస్తాయి.

ఇండియన్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీర్లు

ఐ. ఇ. ఎమ్. ఇ. లో ఆర్మమెంటు ఆర్టిఫైసరులుగా చేరడం గురించి మీకు సమీపంలోవున్న రిక్రూటింగు ఆఫీసులో మిగతా వివరాలు తెలుసుకోండి.

TG AAA 1140



ఇండియాలో తయారగు కలాన్నిటిలోకి పురాతనమైనది. శ్రేష్ఠమైనది. మంచి డెనికాపు యింగు కలా తయారుచేయువారు. నలుగు కాపీలను స్పష్టంగా యివ్వగలిగేది. ప్రాచుర్యం, ఫౌంటెన్ కలాలకు, డెనికాపీ యింగుకు, రబ్బరుస్టాంపులకు అన్నిరంగులలో దొరకును.

సోల్ ఏజెంట్లు : ది న్యూ స్టార్ అండ్ కంపెని, 73. నారాయణ మొదలి వీధి, మదరాసు.



....దానితో, ముఖ్యమైన మందులు కొల్లలుగా వస్తున్న మరొక ఓడ సముద్రంపాలవుతుంది.

బెంగాలులోనేమి, అస్సాములోనేమి ఘోరంగా మలేరియా జాడ్యము వ్యాపించియుండవచ్చు; ప్రాణాలుతీసే ఈ వ్యాధి వేలకొలది ప్రజలను తగిలియుండవచ్చు. ప్రత్యేకశ్రద్ధలో చేయ్యబడినఏర్పాటులప్రకారం ప్రాణరక్షణకు ఉపయుక్తమైన మన్నులకొలదిమందులు విదేశాలనుంచి వాయువేగంతో ఓడలోవస్తుంటాయి. కాని, ఈ సౌకర్యపై టార్పెడోప్రయోగించబడుతుంది. అది సముద్రంలో మునిగిపోతుంది. 30, 40 మంది వీరనావికులు ప్రాణాలుకోల్పోతారు. వ్యాధిప్రబలిన ప్రాంతాలలో వేలకొలది స్త్రీపురుషులు మరణిస్తారు.

ఎవరో పైకి అన్నారు.

ఎవరో, బహుశా పెద్దతరహాపాదుడు, రహస్యం కాస్తా పైకిలాగేస్తాడు. శత్రువులకు ఈ సమాచారం తెలిసిపోతుంది. వాడు వెంటనే ఒక సబ్‌మెరైన్‌ను పంపి ఓడను మునిచేస్తాడు. అనాలోచితంగా పైకి తను అనేసి, ఆ వెంటనే తను మరచిపోయిన మాటవల్ల ఇంత జరుగుతుంది.

ఘోరవినష్టం ఇట్లాగే జరుగుతాయి. బొంచెంగా చెబుదామని అనుకోవద్దు. అసలు ఏదీ అనవద్దు శత్రువులకు ఇటువంటివి చాలాలు తెలియకుండా చెయ్యండి. ముఖ్యంగా ఉత్తరాలలోనూ, టెలిఫోను సంభాషణలలోను జాగ్రత్త. శత్రువులు ఎప్పుడూ వీటికోసం ప్రాకులాడుతుంటారు. వారి ఆయుధాలు: మీ చిత్తశాంతిగాంభీర్యం. రహస్యంగా టెలిఫోను తీగలకు వాడు అమర్చి వినే యంత్రాలున్నూ.

ముఖ్యంగా మీరు ఓడల్నిగాని, యుద్ధసాధనాలనుగాని, సైనికులకర్మల్నిగాని, యుద్ధకర్మాగారాల్ని గాని చూచినప్పుడు, వాటినిగురించి మాట్లాడే సందర్భంలో జాగ్రత్తగా వుండండి.

ప్రజల ప్రాణరక్షణకు, సివిల్ సప్లయిస్ శాఖ్రంగారావాని మీరు తీరుకోరితే—వాటిగురించి ఏమీ మాట్లాడకండి.

మీరుమాత్రం కాదనిరూఢిచేసుకోండి

దేశీయ యుద్ధరంగంవారి

AAA 1328 TG ప్రకటన

యుద్ధజీవులే వడ్డీ వసులు

313, ఎస్ప్లనేడ్, మదరాసు.

పట్టణ వార్తలు

భాగవతర్, కృష్ణన్ల అరెస్టు

చెన్నపురి, ఫిబ్రవరి 13 : హైకోర్టు తీర్పునిచ్చిన తర్వాత త్యాగరాజభాగవతారు చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు కోర్టుకు వెళ్లి వశపడ్డారు. ఆతన్ని 19 వ తేదీదాకా పెరిపెన్నియరీలో ఉంచవలసిందని కోర్టువారు ఉత్తర్వు చేసి అతని కోర్టుపై స్పెషల్ టాక్సీలో పోలీసు బందోబస్తుతో పంపినారు. కృష్ణన్‌నుగూడా కీల్పాకులో అరెస్టుచేసి 19 వ తేదీదాకా రిమాండులో ఉంచాలన్నారు.

కాఫీచెట్ల తెగులు పోగొట్టుటకు వ్యయం

మదరాసు, ఫిబ్రవరి 12: మధుర జిల్లాయందు కాఫీతోటలలో నెట్లకు తెగులుపోగొట్టుటకు మొదటి పర్యాయంగా సంవత్సరానికి రూ 2350 మించకుండా డబ్బు ఖర్చుపెట్టుటకు మదరాసు ప్రభుత్వవారు అంగీకరించారు.

మూతైమిల్లులు తెరవాలి

మూతైబట్టలమిల్లులతెరచి నిరాధారులైన వేనకువేల కార్మికులకు భృతిఇవ్వవలెనని మద్రాసు యువకుల కార్మిక సమితివారు తీర్మానించారు.

దక్షిణకనరా జిల్లాలో వరిపంట సాగుకు ఉచిత ఎరువు

మదరాసు, ఫిబ్రవరి 12: నూనెపిట్టు యెరువులు ఏర్పాటుగా వరిపంట అభివృద్ధిపరచవలసినదే సంగతి రైతులకు తెలియపరచే ఉద్దేశ్యంతో దక్షిణ కనరాజిల్లాయందు మొత్తం 27 ఫిర్కాలలో ఫిర్కాకొకటికి 2 యెకరాల వంతున వరిపంట సాగుకుగాను కావలసినంత నూనెపిట్టు యెరువులు ఉచితముగా పంచిపెట్టుటకు రూ 900 మించకుండా ఖర్చును మదరాసు ప్రభుత్వం శాంక్షనుచేసింది.

రేడియోలో క్రికెటు ఆట వర్ణన

మదరాసు, ఫిబ్రవరి 11: మదరాసు జట్టుకును హోల్కార్ జట్టుకును రాబోవు శనివారం 17 వ తేదీనుంచి ప్రారంభిమయ్యే రంజీట్రోఫీ క్రికెటు సెమిఫైనలు ఆట వర్ణనను మదరాసు రేడియోలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకును సాయంత్రం 4 నుంచి ఆటనుగి సేవరకును ప్రసారం చేయుటానికి రేడియోవారు ఏర్పాటు చేస్తారు.

మద్రాసు పెక్స్టయిల్ కమిషనరు ప్రకటనం

మద్రాసు క్లాత్ డీలరు కంట్రోలు ఉత్తరువుల ప్రకారము లైసెన్సుదారులు 1 వ ఏప్రిలునుంచి తిరిగి కొత్త లైసెన్సుల కోసము 15 వ ఫిబ్రవరి తేదీలోగా తాజా వరఖాస్తులు పంపుకోవలెను. పాతకర్ల లైసెన్సు ఫీజులో, మార్పు ఏమీ లేదు. హోల్‌సేల్ డీలర్లు 18 రూపాయలున్నూ రిటెయిల్ డీలర్లు రు 7-6-0 లున్నూ లైసెన్సు ఫీజు చెల్లించవలెను.

రాష్ట్రీయ హిందూ మహాసభాధ్యక్షుతకు పి. వి. నాయుడు రాజీనామా

మద్రాసు, ఫిబ్రవరి 10: రాష్ట్రీయ హిందూ మహాసభాధ్యక్షుడు డాక్టరు పి. వరదరాజులు నాయుడు వచ్చే మాసంలో జరుగనున్న రాష్ట్రీయ మహాసభ అనంతరం తన పదవికి రాజీనామా నియ్యాలనుకున్నట్లు ప్రకటించాడు.

తానింతవరకూ 30 సంవత్సరాల ప్రజాహిత జీవనం గడిపానని, అందులో పాతికేళ్లు కాంగ్రెసులోనూ, ఐదేళ్లు హిందూ మహాసభలోనూ గడిచిందనీ, ఇప్పుడు సుఖంగా ఆనారోగ్యకారణంవల్ల రాజీనామా నిస్తున్నానని ఆయన ప్రకటించాడు.

కలకత్తాలో కీ॥ శే॥ జమనలాల్ బజాజ్ స్మారక సభ

కలకత్తా, ఫిబ్రవరి 11 : కీ॥ శే॥ జమనలాల్ బజాజ్ గారి తృతీయ మృతివార్షికోత్సవము నేడిచ్చట జరిగెను. ఈ వార్షికోత్సవ సందర్భమున జరిగిన మహాసభకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడగు డా॥ ప్రఫుల్ల చంద్రఘోషు గారు అధ్యక్షత వహించుచు దేశమునకై ఆత్మార్పణము గావించిన బజాజ్ గారి మార్గమును ప్రజలనుసరింపవలెనని ఉద్బోధించిరి. గోసంరక్షణలో బజాజ్ గారికి గల శ్రద్ధనివయమై ప్రస్తావించుచు 'పాలు కొరవగా నున్న ఈ రోజులలో బజాజ్ గారి స్మారకార్థము నవము చేయు జానిపై నా ఆశీర్వాదము కూడా కడియున్నది. మీరు చేయగలిగిన దానిని చేయుడు, ఇతరులచేత చేయించుడు' అని డా॥ ఘోషుగారనిరి.

బొంబాయి మాజీ ప్రధాని బి. జి. ఖేర్, ఒరిస్సా మాజీ మంత్రి నాగినదాస్ మాస్టరు మున్నగువారు పంపిన సందేశములు సభలో చదివిరి. (అ. ప్రె.)

కర్నూలుజిల్లా ప్రొజెక్టులసభ

కర్నూలు, ఫిబ్రవరి 11: ఈ జిల్లా ప్రొజెక్టుల సభ మార్చి అయిదారు తేదీలలో జరుగుతుంది. ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ నాదెండ్ల మనోహర్ పోత్తమరావు గారు అధ్యక్షులుగా ఉంటారు. నాయుకంటి శంకరరెడ్డిగారు సభ ప్రారంభిస్తారు.

దేవోద్ధారక స్మారక పశుప్రదర్శనం

సాధారణ సభ్యుల సమావేశము

తెనాలి, ఫిబ్రవరి 8: పైప్రదర్శనము యొక్క సాధారణ సభ్యుల సమావేశము తెనాలి సత్యనారాయణ టాకీసు హాలులో శ్రీ ఆలపాటి వెంకటరామయ్యగారి అధ్యక్షతను జరిగినది.

1944-45 సంవత్సరపు జమాఖర్చులు ఆమోదించినారు. కార్యదర్శి శ్రీ నన్నపనేని వెంకటరావుగారు నివేదికను జదివిరి. తరువాత 1945-46 సం॥ బడ్జెటును ఆమోదించినారు. 21 మంది సభ్యులను మేనేజింగు కమిటీగా ఎన్నుకొనిరి. వారిలోనుండి ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులు శ్రీ పేలుపోలు సీతారామయ్య, ఉపాధ్యక్షులు శ్రీ గాలి సత్యనారాయణచౌదరి, ప్రధాన కార్యదర్శి శ్రీ నన్నపనేని సోమయ్యచౌదరి, కోశాధికారి ఆలపాటి వెంకటరామయ్యచౌదరి, సభ్యులు నీలం రాఘవయ్యనాయుడు, కోగంటి తాతయ్య, వడ్లమూడి కోటయ్యచౌదరి బి. ఎ. బి యల్. గార్లు 17 మంది సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

ఆంధ్రన్యాయకళాశాల

బందరు పౌరుల కోరిక

బందరు, ఫిబ్రవరి 10 : స్థానిక జాతీయ సేవాసంఘము నిన్న సాయంకాలము శ్రీ పి. లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షతను సమావేశమై ఆంధ్ర యూనివర్సిటీ లా కాలేజీని బందరులో పెట్టవలెనని ఒత్తిడి చేయుటకు తీర్మానించిరి. దీనికి తగిన ఏర్పాటును చేయవలెనని శ్రీ చల్లపల్లి రాజాగారిని కోరుతూ తీర్మానించిరి. శ్రీ మొపర్తికంటి తిరుమలరావుగారు ఎన్నికలలో అఖండ విజయమును పొందినందుకు వారిని అభినందించిరి. ఆస్థి చీటూరు కేసులలోయిరువు ఉరితీతకు గురైనవారిని కూడా వదలివేయాలని యిండియా ప్రభుత్వమును సభవారు కోరిరి. (స్వ. బి.)

ఉత్తరవిశాఖ

క్షామ నివారణ

ప్రముఖుల సహాయము

రాజమహేంద్రవరము, ఫిబ్రవరి 9: ఉత్తర విశాఖపట్నం క్షామ బాధితుల, రోగపీడితుల నిమిత్తము దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారు బొంబాయి Ball of all Nations Committee వారు ధర్మము నిమిత్తము వారి కిచ్చిన సొమ్ములో నుండి 500 రూపాయలను చెక్కురూపముగా డాక్టరు పాలకోడేటి సరుయూరిగారికి పంపిరి.

సౌత్ ఇండియా ఫార్మ కెటికల్సువారు వందరూపాయల విలువగల మందులను బాగ్దానంచేశారు. ఈ సంస్థకు శ్రీ పుయ్యూరుపమారరాజాగారు అధ్యక్షులు.

కీ॥ శే॥ న్యాయపతి సుబ్బారావు పంతులుగారి కుమారులు శ్రీ న్యాయపతి కామేశ్వరరావుగారు 50 రూపాయల విరాళము నిచ్చెదమని తెల్పిరి. (స్వ వి)

సవరణ

ఎనిమిదవ తేదీ పత్రికలో మూడోపేజీ మూడోకాలం మొదటిపేరాలో శ్రీ వ్వడి లింగరాజుగారి అధ్యక్షతను గుంటూరు మండల గ్రంథాలయము మహాసభ జరిగినదను వార్త సరిగాదు.

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 13 :

వేరుసెనగ : (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిద్దంగులు) క్రొత్తరకం మెషినోపక్కు డిలీవరీ 64-0-0 64-8-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1-కి నెక్కురకం 166-0-0 ఎక్సు పెల్లర్ (పేల్సు టాక్సుతో సహా) 174 టు 174 పెంకాయ నూనె 38 పౌనుగల డబ్బా 1-కి స్టాకులేదు కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0; 150-0-0 : రెండోరకం కొరడాచేరి 95-0-0; 105-0-0 : ఆముదము (సిలో డిలివరీ) ఎక్సు పెల్లరు వరకు ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 200-0-0. చక్కెర : కాన్పూరు 52-6-9 53-1-0.

బంగారు, వెండి : నేటి మధ్యాహ్నం 1 గంటకు నడకను 1-కి (చిల్లరధర) 49-4-0 పెట్టా బంగారు తులం 72-0-0. సీమవెండి తులము 100-8 (రెడి) 124-0-0 తులం వెండి 1-కి 1-4-6. పేల్సుటాక్సు ప్రత్యేకం.

లోహపు మార్కెటు: ఇనుము కమ్మిచీలలు 5" రు. 0-6-6 టు 0-7-0 2" నుండి 3" పౌను 1 కి 0-6-6 టు 0-7-0 3" నుండి 6" పౌను 0-6-6 టు 0-7-0 ఇనుము కొయ్యమర చీలలు షిలింగు 1 కి 1-0-0 టు చేతపంపులు సెం. 2 స్టాకులేదు ఇంగ్లీషుచేతపంపులు ఇండియను రకము 25-0-0: గొట్టమాతుల పంపులు 1¼" 1½" 8 నుండి 12-0-0 కుళాయిల ఇత్తడి మూతలు ½" 2-0-0 కుళాయిల ఇత్తడిమూతలు ¾" 2-8-0 యం. యస్. ఉక్కు చదరపు పట్టెలు 16-12-0 17-0-0 ఎం. ఎస్. రౌండు రేకులు రు. ¼" 22-8-0 ⅜" నుండి 20-0-0 ½" రు. 17-8-0 గాల్వనైజ్డ్ షీట్లు 26 బి. డబ్ల్యు జి. 24-8-0 24 బి. డబ్ల్యు. జి. 23-8-0 22 బి. డబ్ల్యు. జి. 23-8-0 సురాము తీగెలు 16 నుండి 20 వరకు బి. డబ్ల్యు. జి. 150 0-0 200-0-0 1 పౌను. యం. యస్. అల్లి గడియములు మరలు 1 పౌ ¾" 1-0-0. ½" పైగ 0-8-0 0-12-0: ఇత్తడి. గుండ్రనివి కడ్డీలు ¼" నుండి ½" 2-8-0 యల్. బి. ¼" పైగా 2-3-0.

బందరులో గోధుమల రేషనింగు

బందరు, ఫిబ్రవరి 8 : బందరులో రేషనింగు షాపులలో నిచ్చే గోధుమలలోని తాలు జాస్తీగా ఉంటున్నది. పాటక జనము ఈ గోధుమలు తినుటకు అవస్థపడుతున్నారు. వారంకు వచ్చే మొత్తము యాభైశాతము బియ్యమే కావలెనని రేషనింగు షాపుల వారిని బ్రతిమాలు కుంటున్నారు. గోధుమలు మంచి రకము కావు. కుసుమలు మాత్రమే పాతవి. రేషనింగు షాపులలో దొరుకుతుండుటచే, రోగాలచే బాధపడే వారికి, బాలింతల పత్యములకు యిబ్బంది లేకుండా యున్నది. రేషనింగు ఆఫీసరుగారి పట్టుదల ప్రయత్నములకల్ల పాత్రబియ్యాన్ని ప్రజలు చూడ గలిగినారు.

మదనపల్లిలో శ్రీ ఎన్. బాలాజీరావుగారి కుమార్తె లలితాబాయ్ వివాహం జరిగింది. వరుడు శ్రీ విశ్వనాథరావుసింధే.

ప్రకటనలు

ఇందుమూలముగా తెలియజేయున

జేమనగా, 1945 సం॥ ఫిబ్రవరి నెల 22 తేది మధ్యాహ్నం 1 గం॥ మొదలు 4 గం॥ల వరకు మునిసిపల్ ఆఫీసులో మార్కెట్లు బండ్లదొడ్లు వగైరా లీజులు వేలము వేయబడును. కిరసనాలు దీపములకు, అచ్చుపనికి టెండర్లు కూడా తీసుకొనబడును. టెండరు డిపాజిట్లు నిబంధనలు మొదలగు విషయములు వెంటనే మునిసిపల్ ఆఫీసుకు వ్రాసి కనుగొనవచ్చును. పన్నులు ఫీజులు వగైరా మార్పులు 1945 ఫిబ్రవరి నెల యస్ట్రార్డినరీ గజటులో చూచుకొనవచ్చును.

(సం.) టి. గోపాలకృష్ణరావు,
ఒంగోలు, మునిసిపాలిటీ కమిషనరు.

తెనాలి మునిసిపాలిటి

ఇందుమూలముగా తెలియజేయున

జేమనగా, 12-12-1944 తేది గల (నె 363 (a) రు) కౌంసిలువారి తీర్మానము ననుసరించి 1-4-1945 తేది నుండి, తెనాలి మునిసిపాలిటీలోని ప్రతి బండి 1-కి అర్ధసంవత్సరమునకు రు 2 లు. సైకిలు 1-కి రు 2 లు. జట్కా 1-కి రు 4 లు. రిక్షా 1-కి రు 4 లు చొప్పున పన్ను విధించబడును. ఆక్షేపణ లున్నయెడల, ప్రకటన తేది మొదలు 30 రోజులలోగా, మునిసిపల్ కమీషనరుగారికి తెలియపర్చుకొనవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, తెనాలి, 8-2-45. } హెచ్. ఏ. ఖాన్, కమీషనరు.

తమరు పరాకు చిత్తగిస్తున్నారు!

..."సిజర్స్" సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్లు కాల్చుటంలో విచక్షణగలవా రందరికి అవి సంవత్సరాల నుండి అత్యంతప్రియంగా వున్నవి—"సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును.

10 సిగరెట్లు 3½ అణాలు.

WILLS'S SCISSORS CIGARETTES

S/147

ఇప్పుడు ప్రభుత్వం
ప్రజల వాడకపు వస్తువుల పంపిణీ కంట్రోలు చేస్తున్నది

దొంగనిల్వల, దొంగలాభాల నిరోధక చట్టములో ఒక భాగముగా ప్రజల వాడకపు వస్తువుల (పంపిణీపై కంట్రోలు) ఉత్తరువుచెయ్యబడడం, ఇది 1944 జూలైలో చట్టముకావడం జరిగింది ఈ చట్టము ఉద్దేశ్యము అత్యవసరంగావున్న ప్రాంతాలకు అయాసరుకులు వెళ్ళడం, సరుకులు ఏ ఒకటి, రెండు పెద్ద రేవుపట్టణాలలోనో అమ్ముడు అయిపోకుండా చూడడం, మొదలైనవి.

ఈ ఉత్తరువు ప్రకారం—

1 షెడ్యూల్డు సరుకులను దిగుమతిచేసే ప్రతి వ్యాపారస్థుడున్నూ తనకు విదేశాలనుంచి ఏ సరుకు రావలసివున్నదో, లేదా వచ్చివున్నదో వివరాలను సివిల్ సప్లయిస్ శాఖ కంట్రోలర్ జనరల్‌కు తెలుపుదుచెయ్యాలి.

2 కంట్రోలర్ జనరల్‌వద్దనుంచి తనకు సలహాలు వచ్చేవరకు దిగుమతివర్తకు దెవరున్నూ ఆ సరుకును అమ్మరాదు. సరుకువచ్చిన సంగతిని తెల్పిన తరువాత 21 రోజులోపున తనకు సలహాలురానిలో వాటిని తను అమ్ముకోవచ్చును.

3 షెడ్యూల్డు సరుకును స్థానికంగా ఎదరయినా తయారుచేస్తుంటే, ఆ సంగతి కంట్రోలరు జనరల్‌కు తెలియచెయ్యాలి. అంచనాప్రకారం నిర్మాణపు ఖర్చులు, తను ఏవిధంగా పంపిణీ చెయ్యదల్చుకున్నది ఆ వర్తకుడు తెల్పాలి.

4 దేశంలో సరుకుల పంపిణీకోసం కంట్రోలర్ జనరల్ చేయమంటూ తను ఆమోదించిన ఏజంటులను ఏర్పాటుచేస్తాడు. షెడ్యూల్డు సరుకులు పంపిణీద్వారా మాత్రమే జరగాలి.

కంట్రోలర్ జనరల్‌కు ఎన్నో అధికారాలు వున్నాయి. తమ వ్యాపారంగురించిన వివరాలను పేటెనియిటాసరే అయన వ్యాపారస్థులను అడగవచ్చు. వర్తకుల అక్కౌంటుపుస్తకాలను రికార్డులను అయన తణిఖీ చెయ్యవచ్చు. సాధనాలను మొదలైనవాటిని అయన సోదాచెయ్యవచ్చును.

సరియైన పంపిణీ కారణమును తీరుస్తుంది

యు. పి. రాష్ట్రంలో
దొంగలాభాలు, దొంగనిల్వల నేరానికి
87 మందికి శిక్షలు
లక్నో, అక్టోబరు 17.
దొంగనిల్వల, దొంగలాభాల నిరోధకచట్టం సంవత్సరంగా సెప్టెంబరునెలలో యు. పి. రాష్ట్రంలో 32 ప్రాంతాలలో విచారణ జరిగిన 109 కేసులలో 87 నేరాల విషయంలో శిక్షలు విధించబడ్డాయి. అదే నెలలో 93 మందిపై కొత్తగా కేసులుపెట్టబడ్డాయి.

ఇటువంటి వార్తలకోసం వార్తాపత్రికలు చూడండి. ప్రతివారం, అంతకంతకు ఎక్కువగా దొంగనిల్వలు చేసిన వర్తకులు, దొంగలాభాలు పొందిన వర్తకులు శిక్షలు పొందుతున్నారు.

★ షెడ్యూలులో ఇంతవరకు చేర్చబడినవి 31 రకముల వస్తువులు వున్నాయి. పూర్తి పట్టికను మేనేజర్ అప్లికేషన్స్, సివిల్ లైన్స్, న్యూఢిల్లీ అని వ్రాసి తెప్పించుకోవచ్చును.

HOARDING & PROFITEERING
HIPPO
PREVENTION ORDINANCE

ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్,
న్యూ ఢిల్లీ, శాఖవారి ప్రకటన

AAA 1325 TG

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras